

జగిత్యాల సభను జయప్రదం చేయాలి


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




హెర్ముజ్‌ను దిగ్బంధిస్తాం.. ఇరాన్‌తో చర్చలు విఫలం కావడంతో ట్రంప్ హెచ్చరిక


ప్రచురణ: హైదరాబాద్,తెలంగాణ సంపుటి : 01 సంచిక : 156 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, సోమవారం 13-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/


## చంద్రబాబు డైరెక్షన్లో

# రేవంత్ రెడ్డి కుట్రలు

### కాంగ్రెస్ పాలనపై మరోసారి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

- చంద్రబాబు నాయుడు డైరెక్షన్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- అంతే కాకుండా కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ కు చిత్తశుద్ధిలేదని మండిపడ్డారు.
- ఫ్లిప్‌కార్ట్‌లో మోటో +35 5+పై భారీ ఆఫర్స్.. రూ.4 వేల లోపే కొనే ఛాన్స్!




చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి కుట్రలు.. కాంగ్రెస్ పాలనపై మరోసారి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జీవన్ రెడ్డి అంశం పెను సంచలనంగా మారారు. ఇటీవల ఫామ్ హౌస్ కు వెళ్లి మాజీ సీఎం కేటీఆర్ తో భేటీతో అయ్యారు.

## తెలంగాణలో నేడు ఇంటర్ రిజల్ట్స్.. ఏపీలో ఎప్పుడంటే?



ఏపీలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ నెల 18 లేదా 19వ తేదీల్లో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి సన్నాహాలు చేస్తోంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో నేడు ఫలితాలు విడుదలవుతుండటంతో ఏపీలోనూ దీనిపై చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం (వాల్యుయేషన్) ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన డేటా ప్రాసెసింగ్ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల 16 నాటికి - మిగతా 2 లో

## ఏప్రిల్ 22 వరకు భగభగే.. తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక




తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోందని, రానున్న పది రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏప్రిల్ 22వ తేదీ వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ముఖ్యంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు చేరవచ్చని అంచనా వేసింది. గత వారం రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతకు తోడు వేడి, ఉక్కపోత అధికంగా ఉండటంతో జనం ఉక్కిరిబిక్కిరి - మిగతా 2 లో

## ఏపీలో సంవత్సరం

# ముందే ఎన్నికలు?!

- వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం!
- దేశంలో ఎప్పటి నుంచో పరిశీలనలో ఉన్న రెండు అంశాలను అమలు చేసే దిశగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కారు సిద్ధమైంది.
- అందులో ఒకటి జమిలి ఎన్నికలైతే..
- రెండోది పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన.
- ఈ రెండు అంశాలను ఈ ఏడాది చివరిలోగా తేల్చేసే విధంగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రత్యేకంగా భేటీ అవ్వనున్నాయి.




ఇంట్లో ఎవరైనా చనిపోతే వారి ఆధార్ కార్డును ఇలా చేయాల్సిందే.. లేదంటే ఇబ్బందులే!ఏపీలో సంవత్సరం ముందే ఎన్నికలు?! వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం!దేశంలో ఎప్పటి నుంచో పరిశీలనలో ఉన్న రెండు అంశాలను అమలు చేసే దిశగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కారు సిద్ధమైంది. అందులో ఒకటి జమిలి ఎన్నికలైతే.. రెండోది పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన. ఈ రెండు అంశాలను ఈ ఏడాది చివరిలోగా తేల్చేసే విధంగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రత్యేకంగా భేటీ అవ్వనున్నాయి. అయితే ఈ అంశాలపై ఇప్పటికే ఎంతో ఆలస్యమైందని మోదీ సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసైనా

## 2029లోపే

# మహిళా రిజర్వేషన్లు..

మద్దతు కోరుతూ పార్టీలకు ప్రధాని మోదీ లేఖ

- మహిళా రిజర్వేషన్ల అమలుపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి
- 2029 ఎన్నికలలోపే అమలు చేసేందుకు సన్నాహాలు
- మద్దతు కోరుతూ పార్టీల ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- ఈ నెల 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ల ప్రతిపాదన




చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించే "నారీశక్తి వందన్ అధినియం" (మహిళా రిజర్వేషన్ బిల్లు) అమలు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలలోపే మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు వీలుగా, ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన లేఖ రాశారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుపై




## తెలంగాణలో నేడు ఇంటర్ రిజల్ట్స్.. ఏపీలో ఎప్పుడంటే?

**మొదటిపేజీ తరువాయి** – పూర్తవుతుందని, ఆ తర్వాత రెండు, మూడు రోజుల్లో ఫలితాలు వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఫలితాల విడుదల తేదీపై ఇంటర్ బోర్డు అధికారికంగా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 23 వరకు ఏపీలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఫస్టియర్‌కు సంబంధించి కొన్ని సంస్కరణలు తీసుకురావడంతో పరీక్షల నిర్వహణకు నెల రోజుల సమయం పట్టింది. ఈ కారణంగానే మూల్యాంకనం ఆలస్యమై, ఫలితాల విడుదలలో కొంత జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. మరోవైపు, తెలంగాణలో ఇవాళ ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తున్నారు. అక్కడ పరీక్షలు ముగిసిన నెల రోజుల్లోనే ఫలితాలు ప్రకటిస్తుండటం గమనార్హం.

## ఏప్రిల్ 22 వరకు భగభగే.. తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి** – అవుతున్నారు. శుక్రవారం నాటికే రాష్ట్రంలోని 27 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును దాటడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నల్గొండ జిల్లా ఘనపూర్‌లో అత్యధికంగా 41.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆకాశంలో మేఘాలు కనిపించినా వాతావరణంలో చల్లదనం ఉండదని, వేడిగాలులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. రాజధాని హైదరాబాద్‌లోనూ రానున్న రోజుల్లో 40 నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు చేసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హితవు పలికింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్త అవసరమని సూచించింది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే వడదెబ్బ తగలకుండా తలపాగా, గొడుగు వంటివి వాడాలని, తరచూ నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## చైనాకు ట్రంప్ 'సీరియస్' వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి** – రహస్యంగా ఆయుధాలు సరఫరా చేయడాన్ని వెంటనే ఆపకపోతే, భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "మా శత్రువులకు మీరు ఆయుధాలు ఇస్తే, మేం మిమ్మల్ని వదిలిపెట్టబోం" అని ట్రంప్ ఘాటుగా హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి గుండా చమురు రవాణాను అడ్డుకోవాలన్న ఇరాన్ ప్రయత్నాలకు సహకరించే దేశాలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన సంకేతాలిచ్చారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగించే చైనా కంపెనీలపై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బహిష్కరిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. కాల్పుల విరమణ అమలులో ఉన్న సమయంలో ఇరాన్ కు చైనా సైనిక సహకారం అందించడం తమ బలగాలకు ముప్పుగా పరిణమించనుందని అమెరికా భావిస్తోంది. అయితే, ట్రంప్ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. తమపై నిరాధార నిందలు వేస్తున్నారని పేర్కొంది. ఈమేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. పశ్చిమాసియా సంక్షోభంలో పాల్గొన్న ఏ దేశానికీ తాము ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయలేదని వివరించింది. సెన్సేషనలిజం కోసమే కొన్ని మీడియా సంస్థలు తమపై నిరాధార ఆరోపణలతో కథనాలు ప్రసారం చేస్తున్నాయని విమర్శించింది.

## అమరావతిపై జగన్ హెచ్చరికలు

**మొదటిపేజీ తరువాయి** – 'మావిగన్' వెనుక ఉద్దేశం అదే: ఏబీవీమళ్లీ అధికారంలోకి వస్తే అమరావతిని నాశనం చేస్తానని ఇన్వెస్టర్లను భయపెట్టేందుకే అలా మాట్లాడుతున్నారని విశ్రాంత ఐపీఎస్ అధికారి, సెంటర్ ఫర్ లిబర్టీ కన్వీనర్ ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు. మొదటి నుంచీ జగన్ అమరావతికి వ్యతిరేకమని, రాజధానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్నీ సృష్టించారని ఆయన విమర్శించారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే 'మావిగన్' వంటి వింత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే పత్రికలపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు" అని ఏబీవీ దుయ్యబట్టారు. జగన్ వ్యాఖ్యలకు వైసీపీ నేతలు మద్దతు పలకడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చవుతుందని జగన్ చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఏబీవీ తెలిపారు. ఆ మొత్తం ఎలా ఖర్చవుతుందో వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తన తీరు మార్చుకోకపోతే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## 'వర్క్ ఫ్రం హోం పాలిటిక్స్' టీవీకే చీఫ్ విజయ్ పై డీఎంకే వ్యంగ్యాస్త్రాలు

**మొదటిపేజీ తరువాయి** – బహిరంగ సభలను ఆయన అకస్మాత్తుగా రద్దు చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయంపై అధికార డీఎంకే 'వర్క్ ఫ్రమ్ హోమ్' రాజకీయమంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన కీలకమైన ర్యాలీలు, సభలను విజయ్ రద్దు చేస్తున్నట్టు టీవీకే వర్గాలు తెలిపాయి. అయితే, ఈ నిర్ణయానికి కచ్చితమైన కారణాలను పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ప్రచార వ్యూహంలో మార్పులు చేయడం లేదా భద్రతాపరమైన అంశాలు దీనికి కారణమై ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విజయ్ నిర్ణయంపై అధికార డీఎంకే పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఎన్నికల సమయంలో ప్రజల మధ్య ఉండాల్సింది పోయి, ఇలా సభలు రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించింది. విజయ్ క్షేత్రస్థాయిలో తిరగకుండా 'వర్క్ ఫ్రమ్ హోమ్' పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేసింది. మరోవైపు, అధినేత పర్యటనలు ఆగిపోవడంతో టీవీకే కార్యకర్తలు, అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. అయితే, విజయ్ సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరువవుతారని పార్టీ నాయకులు చెబుతున్నారు. , అన్నాడీఎంకే కూటములకు పోటీగా తమిళనాడులో మూడో ప్రత్యామ్నాయంగా నిలవాలని టీవీకే లక్ష్యంగా పెట్టుకుంది. ఇలాంటి కీలక సమయంలో విజయ్ ప్రచార సభలను రద్దు చేసుకోవడం ఆయన వ్యూహంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.ం

## ఆశా భోంస్లే అస్తమయం... సీఎం చంద్రబాబు స్పందన



**మొదటిపేజీ తరువాయి** – ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆశా భోంస్లే కన్నుమూశారు. ఆమె మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆశా భోంస్లే మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "ప్రముఖ గాయని ఆశా భోంస్లే జీ ఇక లేరన్న వార్త విని నేను తీవ్ర దిగ్భ్రాంతికి, బాధకు గురయ్యాను. భారత సంగీత ప్రపంచంలో ఆమె ఒక దిగ్గజం. ఆమె లాంటి విలక్షణమైన, వైవిధ్యమైన గాయని మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలోనే అత్యధిక పాటలు పాడిన కళాకారిణిగా చరిత్రలో నిలిచిపోయిన ఆమె కీర్తి అజరామరం. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె సంగీత ప్రస్థానం అసాధారణమైనది. ఆమె పాడిన పాటలు ఎన్నో తరాలను ఉర్రూతలూగించాయి, మనందరి జీవితాల్లో భాగమైపోయాయి. ఆమె గాత్రంలోని మాధుర్యం, భావం మరపురానివి. పద్మవిభూషణ్ వంటి అత్యున్నత పురస్కారం ఆమె ప్రతిభకు ఒక చిన్న గుర్తింపు మాత్రమే. భారతదేశ సంగీత వారసత్వంలో ఆమె స్థానం ఎప్పటికీ పదిలంగా ఉంటుంది. ఆమె పాటల రూపంలో మన మధ్యే చిరస్థాయిగా జీవించి ఉంటారు. ఈ విషాద సమయంలో, ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులకు నా తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# 2029లోపే మహిళా రిజర్వేషన్లు..

**మొదటిపేజీ తరువాయి** – చారిత్రక చర్చ జరగనుందని, దీని ఆమోదానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. "ఏప్రిల్ 16 నుంచి నారీశక్తి వందన్ అధినియంపై పార్లమెంట్‌లో చారిత్రక చర్చ జరగనుంది. ఇది మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక గొప్ప అవకాశం. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్న మన సమష్టి నిబద్ధతను చాటుకోవాల్సిన సమయం ఇది" అని మోదీ పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, వారు నిర్ణయాధికారంలో చురుకైన పాత్ర పోషించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. 2023లో పార్టీలకు అతీతంగా ఎంపీలందరూ ఈ బిల్లుకు మద్దతు పలికిన క్షణాలను ప్రధాని గుర్తుచేశారు. దేశ మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి అందరూ ఏకతాటిపై నిలిచిన ఆ సందర్భం చిరస్మరణీయమని అన్నారు. అయితే, రిజర్వేషన్ల అమలు సమయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో, నిపుణులు, రాజకీయ పార్టీలతో విస్తృత చర్చల అనంతరం ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం మహిళా రిజర్వేషన్ల అమలును 2027 జనాభా లెక్కలతో ముడిపెట్టకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా కోటాను అమలు చేయడం సాధ్యమవుతుంది. "దేశవ్యాప్తంగా నారీశక్తి వందన్ అధినియం స్ఫూర్తిని అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలకు కొత్త శక్తినిస్తుంది" అని మోదీ తన లేఖలో వివరించారు. ఇది ఏ ఒక్క పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, మహిళలు, భావి తరాల పట్ల మనందరి బాధ్యత అని ప్రధాని అన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకునే అవకాశం వదులుకోవద్దని, ఈ సవరణకు మద్దతు ఇవ్వడం ద్వారా మన ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కాబట్టి, ప్రతిపక్షాల మద్దతు ఈ బిల్లు ఆమోదానికి అత్యంత కీలకం కానుంది.

# అమెరికాతో చర్చలు విఫలం..

**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్‌ల మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు విఫలమయ్యాయి. ఒప్పందం కుదరకపోవడంతో ఇరు దేశాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నాయి. అమెరికా తన అహేతుకమైన డిమాండ్ల వల్లే చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని ఇరాన్ ఆరోపించగా, తమ షరతులను ఇరాన్ అంగీకరించలేదని అమెరికా స్పష్టం చేసింది. ఈ వైఫల్యంపై ఇరాన్ ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఇరాన్ ప్రజల జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు మా ప్రతినిధి బృందం 21 గంటల పాటు నిరంతరాయంగా చర్చలు జరిపింది. మేం ఎన్నో ప్రతిపాదనలు చేసినప్పటికీ, అమెరికా పక్షం నుంచి వచ్చిన అహేతుకమైన డిమాండ్లు చర్చల పురోగతిని అడ్డుకున్నాయి. అందుకే చర్చలు ముగిశాయి" అని ఆ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు అమెరికా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చర్చల అనంతరం మీడియాతో మాట్లాడారు. తాము "చివరి, ఉత్తమ ఆఫర్"తో ఇస్లామాబాద్ నుంచి వెనుదిరుగుతున్నామని తెలిపారు. "ఇరాన్ దానిని అంగీకరిస్తుందో లేదో చూద్దాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అణ్వాయుధాలను నిర్మించకూడదన్న తమ కీలక షరతును ఇరాన్ అంగీకరించలేదని, అందుకే ఒప్పందం కుదరలేదని వాన్స్ వివరించారు. "ఒప్పందం కుదరకపోవడం ఇరుపక్షాలకు చెడ్డ వార్తే. కానీ ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ నష్టం కలిగిస్తుంది. మా రెడ్ లైన్స్ ఏంటో చాలా స్పష్టంగా చెప్పాం" అని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన తొలి ప్రత్యక్ష సమావేశం ఇదే కావడం గమనార్హం. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇదే అత్యున్నత స్థాయి చర్చలుగా నిలిచాయి. అమెరికా బృందంలో ఉపాధ్యక్షుడు వాన్స్‌తో పాటు ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ఇరాన్ బృందానికి పార్లమెంటరీ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖలీబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఖ్చీ నాయకత్వం వహించారు.

# చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి కుట్రలు

**మొదటిపేజీ తరువాయి** – దేవుడు తనను బీఆర్ఎస్ లోకి చేరాలని పంపారని కేసీఆర్ ను ఆలింగనం చేసుకున్నారు. దాదాపు ఐదు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. భేటీ అనంతరం జీవన్ రెడ్డి సీఎం రేవంత్ పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ తిరోగమనంలోకి వెళ్తుందన్నారు. ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా హీట్ పెరిగింది. మరోవైపు ఏప్రిల్ 20న జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ జరగనుందని దీనిలో గులాబీ జెండాను జీవన్ రెడ్డి కప్పుకొనున్నారు. ఈ క్రమంలో మరోసారి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు డైరెక్షన్లో తెలంగాణలో పాలన నడుస్తుందన్నారు. చంద్రబాబు మెప్పు పొందడానికే రేవంత్ రెడ్డి కాళేశ్వరం మీద కుట్రలు చేస్తున్నాడని ఏకిపారేశారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. ఎల్ నినో ప్రభావం పడితే, కరువు వస్తే, మేడిగడ్డ లేని లోటు ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అప్పుడు రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి స్పీకర్ కు తన రాజీనామాను పంకుండా... చంద్రబాబుకు పంపారన్న విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని బట్టి చంద్రబాబు అంటే ఆయనకు ఉన్న విధేయత ఏంటో అర్థమౌతుందన్నారు. ఒకవైపు రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా, రాజ్యాంగంను పట్టుకుని తిరుగుతుంటే మరోవైపు తెలంగాణలో ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా నడుతుచుకుంటుదని తీవ్రస్థాయిలో సీఎం రేవంత్ తీరును ఎండగట్టారు. అంతే కాకుండా రాజకీయాల కోసం రాష్ట్ర రైతాంగాన్ని బలిచేయొద్దన్నారు. వెంటనే కాళేశ్వరం, మేడిగడ్డలపై చర్యలు తీసుకొవాలని లేకుంటే ప్రజలే కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్తారన్నారు.

# ఏపీలో సంవత్సరం ముందే ఎన్నికలు?!

**మొదటిపేజీ తరువాయి** – వైసీపీ పని ఇక గోవిందా? మోదీ సర్కార్ కీలక నిర్ణయం! సరే ఈ అంశాలపై చర్చించాలని ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే విషయమై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఇరకాటంలో పడినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై ఇటీవలే ఏఐసీసీ ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పార్టీ అధిష్టానం చర్చ జరిపింది. అయితే జమిలి ఎన్నికలపై భిన్న స్వరాలు వినిపించినా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనను గుడ్డిగా సమర్ధించలేమని వారు తీర్మానించుకున్నట్లు సమాచారం. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. అయితే ఆలోగా జనాభా లెక్కింపును కూడా పూర్తి చేయాలా లేదా.. గతంలో మాదిరిగా నిష్పత్తి శాతంతో నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలనే అంశాలపై ప్రతిపాదనలు అందుతున్నాయి. అయితే జనాభాతో సంబంధం లేకుండా అధికార బీజేపీ తమకు అనుకూల రాష్ట్రాల్లో నియోజకవర్గాలను పెంచుకొని.. రాజకీయ లబ్ధికి తెరలేపిందని కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. దీని ద్వారా ఉత్తరాదిన భారతీయ జనతా పార్టీ బలం పెంచుకుంటే రాబోయే ఏళ్లలో అధికారం వారికి లభిస్తుందని కాంగ్రెస్ సీనియర్లు మండిపడుతున్నారు. అయితే జమిలి ఎన్నికలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన వెనుక బీజేపీ రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ అగ్రనాయకులు అంటున్నారు. ఒకవేళ జమిలి ఎన్నికల నిర్వహణపై ఈ ఏడాది చివర్లో స్పష్టత వస్తే.. తెలంగాణ రాష్ట్రంలో సరైన సమయానికి ఎన్నికలు జరుగుతాయి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఏడాది ముందే ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారం చేపడతుందని.. ఇటీవలే ఇండియా టుడే సర్వే వెల్లడించింది. జమిలి ఎన్నికలు జరిగితే మరోసారి వైసీపీకి పరాభవం తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## నామరూపాల్లేకుండా.. లెబనాన్‌లో గ్రామాలకు గ్రామాల్నే తుడిచిపెట్టేస్తున్న ఇజ్రాయెల్



రిమోట్ కంట్రోల్డ్ పేలుళ్లతో ఇండ్లు ధ్వంసం చేస్తున్న ఐడీఎఫ్

జెరూసలేం : సీజ్‌ఫైర్ తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య దాడులు ఆగినా.. ఇజ్రాయెల్ మాత్రం లెబనాన్‌ను వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లోని మొత్తం గ్రామాలను ఒక క్రమ పద్ధతిలో నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేస్తున్నది. బాంబులు, పేలుళ్లతో అక్కడున్న ఇండ్లు, భవనాలను కూల్చివేస్తున్నది. దీనిపై 'గార్డియన్' కథనం ప్రకారం, ఇండ్లకు పేలుడు పదార్థాలను అమర్చి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చేస్తున్నది. తైబే, నఖౌరా, డేర్‌సెర్యాన్ సరిహద్దు గ్రామాల్లో సామూహిక పేలుళ్లు జరుపుతున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం మూడు వీడియోలను విడుదల చేసింది. దక్షిణ లెబనాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ విధ్వంసం కొనసాగుతున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దక్షిణ లెబనాన్‌పై శనివారం నాటి దాడుల్లో 18 మంది చనిపోయారు. లెబనాన్‌తో శాంతి చర్చలు, ఒప్పందం హెజ్బొల్లాకు వర్తించదని నెతన్యాహు చెబుతున్నారు.

అవన్నీ హెజ్బొల్లా స్థావరాలు

హెజ్బొల్లా మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులు నిర్మించిన టన్నెల్స్, మిలిటరీ స్థావరాల్ని మాత్రమే టార్గెట్ చేశామని, వీటిని పౌర ఆవాసాల్లో ఏర్పాటు చేసుకున్నందున ఇండ్లను పేల్చేస్తున్నామని ఇజ్రాయెల్ మిలిటరీ చెబుతున్నది. దక్షిణ లెబనాన్‌లోని పెద్ద పెద్ద ప్రాంతాలను ఆక్రమించుకొని, లిటాని నది వరకు ఆ ప్రాంతమంతటా విస్తరించి ఉండేట్టు ఒక 'భద్రతా మండలాన్ని' ఏర్పాటుచేస్తామని ఇజ్రాయెల్ చెబుతున్నది. ఆక్రమించుకున్న గ్రామాల్లోకి తిరిగి వచ్చేందుకు స్థానికులను అనుమతించబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

గాజాలో మాదిరిగానే : ఇజ్రాయెల్ మంత్రి

గాజాలో చేసినట్టుగా.. దక్షిణ లెబనాన్ గ్రామాలన్నింటినీ సర్వనాశనం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణమంత్రి కట్జ్ అంతక్రితమే ప్రకటించారు. పాలస్తీనాలోని రఫా, బీట్ హనౌన్‌లలో అనుసరించిన పద్ధతినే అనుసరిస్తామని చెప్పారు.

# మేం అధికారంలోకి వస్తే ఏఐ ఆధారిత పాలన అందిస్తాం : టీవీకే చీఫ్ విజయ్

తమిళగ వెట్రి కళగం (ుఎఖ) పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ (ూాశ్రీశీ ఎఅయిుఎ) డీఎంకే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ ూ్ఖశ్రీఱఅ) పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కన్యాకుమారి జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే పాలనా నమూనాను ప్రజల ముందుంచారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ఆధారిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. మహాధనపురంలో జరిగిన సభలో విజయ్ ప్రసంగిస్తూ.. ప్రజలు తమకు హక్కుగా రావాల్సిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని, లంచాలు ఇవ్వాల్సిన అవసరం అంతకన్నా లేదని అన్నారు. ప్రభుత్వ పథకాలే నేరుగా మీ ఇంటి తలుపు తడతాయని స్పష్టంచేశారు. దీనికోసం తమిళనాడులోని ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ప్రయారిటీ కార్డ్' జారీ చేస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ సమగ్ర సమాచారం ఉంటుందని, తద్వారా పుట్టినప్పటి నుంచి అన్ని సంక్షేమ ఫలాలు సజావుగా అందుతాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి తీవ్రస్థాయిలో ఉందని, కింది స్థాయి అధికారుల నుంచి మంత్రుల వరకు లంచాలు వెళ్తున్నాయని విజయ్ అన్నారు. తాను చెప్పేవి కట్టుకథలు కావని, సాంకేతికతతో శాస్త్రీయంగా అమలు చేయగల ప్రణాళికలని స్టాలిన్‌ను ఉద్దేశించి అన్నారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 'తమిళనాడు ప్రభుత్వ సేవా పథకం' అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ సేవలన్నింటినీ ఒకేచోట అందించేందుకు 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్' అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకొస్తామన్నారు. పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామని, 10 లక్షల మంది మద్దతిచ్చిన ప్రజా వినతులను అసెంబ్లీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అప్పు రూ.10.05 లక్షల కోట్లు దాటిందని ఆందోళన వ్యక్తం చేసిన విజయ్, పన్నులు పెంచకుండానే ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. టీవీకే ప్రభుత్వం వస్తే తమిళనాడును దేశానికే డిజిటల్ రాజధానిగా మార్చి, ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.



అఖండ భూమి

సోమవారం 13-04-2026

## కొపనాతి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల,డాక్టర్ చల్లా



**ఆలమూరు,ఏప్రియల్ 12(అఖండ భూమి న్యూస్):**ఆలమూరులో శనివారం రాత్రి ఎస్వీ ఫంక్షన్ హాల్లో జరిగిన కొపనాతి శ్రీనివాస్, శారదాంబ దంపతుల ఏకైక కుమార్తె నాగవైష్ణవిదేవి-అభివర్మ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, దీవించిన వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్,యనమదల నాగేశ్వరావు,మాజీ ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,మాజీ ఎంపిటీసి పాలింగి ఉమ,నామాల శ్రీను, నెక్కంటి బుజ్జి, తోరాటి గోవిందు, పెంటపాటి వెంకన్న,మట్టి శ్రీను,ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు, ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగ్గంపేటలో షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ, గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ నిర్వహించిన జీనుమణి బాబు దంపతులు

హాజరైె కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు







**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్ లోని నూతన షిరిడి సాయి ఆలయంలో షిరిడి సాయినాథ్, దత్తాత్రేయ స్వామి, గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆదివారం ఉదయం జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు విజయలక్ష్మి దంపతులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. హోమం లో పూర్ణాహుతి సమర్పించి నూతన విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు హాజరైె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపల్లి మూర్తి దంపతులు మహిళా భక్తులకు చీరలు రవికలు పంపిణీ చేశారు. 5000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేకాబుల్లిరాజు, బుర్రి సత్తిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, కంటిపూడి సత్యనారాయణ, వేములకొండ జోగారావు, అడబాల రామాంజనేయులు, పీలా మహేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఘన సత్కారం





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి వ్యవసాయ క్షేత్రంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను జగ్గంపేట నియోజకవర్గం కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అన్నవరం సత్యనారాయణ స్వామి వారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. అన్నవరం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నూతనంగా నియమితులైన పాలచర్ల నాగేంద్ర చౌదరి హైదరాబాదులో ప్రత్యేకంగా తయారు చేయించిన నవీన్ చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా అభిమాన నేత జ్యోతుల నెహ్రూ నా అభిమాన యువనేత జ్యోతుల నవీన్ ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా సిఫార్సు చేసినందుకు ఎప్పటికీ వారికి రుణపడి ఉంటారని వారి ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆదివారం జగ్గంపేట కాకతీయ కమ్మ సంఘం పెద్దలు పలువురు ఈరోజు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి చిరు సత్కారం చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు కే రామచంద్రరావు , ఎం ఎర్ర బాబు , ఎస్ నాగేశ్వరరావు , కే ప్రకాష్ , ఐ రాంబాబు , ఎన్ గంగరాజు , బి ఆంజనేయులు , ఆర్ ఆంజనేయులు, దాసరి శీను, ఈ ప్రసాద్ , కె వీరబాబు, యు సురేంద్ర , కే రామకృష్ణ , కే బుల్లబు , గుణ్ణం శ్రీనివాస్, రెడ్డి సాయి , ఆర్ విజయ్ కుమార్, జి హరికృష్ణ, కే బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యకు ముగింపు గంటల వ్యవధిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ

పుల్లలచెరువు ప్రజలకు ఊరట అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు..



**పుల్లల చెరువు ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలో కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న లో వోల్టేజ్ సమస్యకు విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని పరిష్కారం చూపారు. స్థానికులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి గంటల వ్యవధిలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను సక్రమం చేశారు. మండల కేంద్రంలోని ఏపీజీబీ బ్యాంకు వెనుక భాగంలో ఉన్న బజార్ ప్రాంతంలో గత కొంతకాలంగా విద్యుత్ వోల్టేజ్ చాలా తక్కువగా వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తక్కువ వోల్టేజ్ కారణంగా గృహాల్లో ఉపయోగించే సింగిల్ ఫేజ్ మోటార్లు సరిగా పనిచేయకపోవడంతో ఇంటి అవసరాలకు కావలసిన నీటిని కూడా పొందలేని పరిస్థితి నెలకొంది. అలాగే ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయక రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించి ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్యను గుర్తించిన అనంతరం అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా మెరుగుపరిచారు. కొద్ది గంటల్లోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో లో వోల్టేజ్ సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించింది. విద్యుత్ సరఫరా సక్రమంగా అందడంతో మోటార్లు సరిగా పనిచేయడం ప్రారంభమై తాగునీటి సమస్య కూడా తొలగిపోయిందని స్థానికులు తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పెనికేరులో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా



**ఆలమూరు,ఏప్రియల్ 12(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం, పెనికేరు గ్రామం లోని ఎస్.సి.పేటలో నెలకొన్న అత్యంత పురాతనమైన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణం పూర్తయి, శనివారం ఉదయం అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగింది. చాలా కాలంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని గ్రామస్తులందరి సహకారంతో, దాతల సాయంతో అత్యంత సుందరంగా పునర్నిర్మించారు.శనివారం ఉదయం 8-43 గంటల శుభ ముహూర్తంలో, వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ, శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం సరికొత్త కాంతులతో ప్రకాశిస్తోంది.?ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ మహోత్సవంలో కొత్తపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు జాతీయ అవార్డు గ్రహీత, రాష్ట్ర కాపు సంఘం ట్రెజరర్, కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. వారు స్వామి వారిని దర్శించుకుని, ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేసిన గ్రామస్తులను, ఆలయ కమిటీని అభినందించారు.? ఆలయ కమిటీ వారు చిర్ల జగ్గిరెడ్డిని,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పెనికేరు గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణం గ్రామస్తుల ఐకమత్యానికి, భక్తి భావానికి నిదర్శనమని అన్నారు. ఈ ఆలయం గ్రామంలో సుఖ సంతోషాలను తీసుకువస్తుందని ఆకాంక్షించారు. డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ పురాతన ఆలయాలను పునర్నిర్మించడం ద్వారా మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవచ్చునని తెలిపారు.?ఈ కార్యక్రమంలో పెనికేరు మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులందరికీ ప్రసాద వితరణ మరియు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ పునర్నిర్మాణం, శనివారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు పెనికేరు గ్రామంలో ఒక ఆధ్యాత్మిక చైతన్యాన్ని,ఐకమత్యాన్ని తీసుకువచ్చాయి.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఎంపీపీ తోరాటి లక్ష్మణ రావు,జడ్పీటీసీ సీత మహాలక్ష్మి రాంబాబు,మాజీ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్,యనమదల నాగేశ్వరావు,మాజీ ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,మాజీ ఎంపిటీసి పాలింగి ఉమ,నామాల శ్రీను, నెక్కంటి బుజ్జి, తోరాటి గోవిందు, పెంటపాటి వెంకన్న,మట్టి శ్రీను,ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు, ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,గుత్తుల శ్రీను,జుత్తుగా వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్టు

69 కేజీల గంజాయి స్వాధీనం.

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా ఆటో లో తరలిస్తున్న సుమారు 69 కేజీల గంజాయి ప్యాకెట్ల ను స్వాధీనం చేసుకునీ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం శివారు కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తన సిబ్బంది తో కలిసి చీడిపాలెం జంక్షన్ వద్ద శనివారం సాయింత్రం వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సమయంలో భూధారాళ్ల వైపు నుంచి వస్తున్న ఒక ఆటోను పోలీసులు ఆపడానికి ప్రయత్నించగా అందులో ఉన్న వ్యక్తులు పారిపోవడానికి యత్నించినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో స్పందించిన పోలీసులు ఆ ఆటోను పట్టుకుని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా ఆటోలో ప్రత్యేకంగా తయారు చేసిన అరళలో దాచిన 32 ప్యాకెట్లు గంజాయి (మొత్తం బరువు 69.600కిలోలు) బయటపడినట్టు పోలీసులు తెలిపారు. గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు, ఆటో స్వాధీనం చేసుకున్నట్టు సి ఐ శ్రీనివాసరావు ఎస్ ఐ కిషోర్ వర్మ లు తెలిపారు. అరెస్టు ఆయన వారిలో తాలే కోటిబాబు, పడియామి బచేల్ (ఒడిశా ) కు చెందిన వారగా గుర్తించినట్టు తెలిపారు.కాగా ఈ గంజాయి ఒడిశా రాష్ట్రం నుంచి తూ. గో. జిల్లా సామర్లకోట రైల్వే స్టేషన్ నుండి తమిళనాడు కు తరలిస్తున్నట్టు బయటపడినట్టు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వీరిపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు సి ఐ శ్రీనివాసరావు తెలిపారు. పరారైన ముద్దాయిల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేసినట్టు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.34 లక్షలు ఉంటుందన్నారు. అనంతరం సి ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మారక ద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలపై సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జడ్జి విజయ సారధిరాజుకు అభినందనలు



**యర్రగొండపాలెం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నివాసి విజయ సారధి రాజు తిరుపతి జిల్లా జడ్జిగా పదోన్నతి పొందడంపై పట్టణ రావీణ బ్రదర్స్ ఆధ్వర్యంలో యూత్ కేక్ కట్ చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ఇంటర్ మీడియట్ వరకు చదివిన ఆయన ఉన్నత విద్యలు పూర్తి చేసి 2008లొ న్యాయ వ్యవస్థలో చేరారని, ఆంధ్రప్రదేశ్ లోని పలు చోట్ల మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహించి ఇటీవల తిరుపతి జిల్లా మేజిస్ట్రేట్ గా పదోన్నతి పొందడం యర్రగొండపాలెం పట్టణానికి గర్వ కారణమని అన్నారు. యువత విజయ సారధి రాజును ఆదర్శంగా తీసుకుని తల్లి దండ్రులకు, స్వంత ఊరికి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బీ, న్యాయవాది టీ.త్రివేణి,ఉపాధ్యాయులు అంజలి కుమారి,సుబ్బారావు,మహమ్మద్ ఖాసీం,షేక్ ఇస్మాయిల్,ఆకుల రమేష్,సయ్యద్ ఉస్మాన్,షేక్ అబ్దుల్లా,అఖిల్,షేక్ యాసీన్,మన్సూర్,చాంద్, లాలు,తదితరులు అభినందనలు తెలిపారు.

## వీధులను పరిశుభ్రంగా ఉంచాలి

యర్రగొండపాలెం సబ్ యూనిట్ ఆఫీసర్ చేదూరి రవి కుమార్



**యర్రగొండపాలెం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని గ్రామ పంచాయతీలు శనివారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మురుగు కాలువలలో చెత్త వేయకూడదు యర్రగొండపాలెం సబ్ యూనిట్ ఆఫీసర్ చేదూరి రవి కుమార్ అన్నారు.యర్రగొండపాలెం పరిధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణలో చెత్త, పనికిరాని సామాగ్రిని తొలగించాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా మురుగు కాలు వలను శుభ్రం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు.

## ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి

వారపు సంతలో సి ఐ ప్రజలకు సూచన.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** నిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలయం అవుతున్న దృష్ట్యా ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం సాగించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో ఆదివారం నిర్వహించిన వారపు సంతలో సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు సంతకు వివిధ మారుమూల గ్రామల నుంచి వచ్చిన గిరిజనులతో సి ఐ. ఎస్ ఐ అవగాహన కల్పించారు. వాహనం నడిపే వారికి బండి లైసెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్లేకుండా ప్రయాణం చేయటం పట్ల ఏదైనా అనుకోని పరిస్థితిలో దుర్ఘటన చోటు చేసుకుంటే తదుపరి వచ్చే వారికి ఏమి రాకుండా పోతాయని తెలిపారు. అంతేకాక ముఖ్యంగా కుటుంబానికి రక్షణ ఉండదని అన్నారు. వాహనం నడిపే వారు హై స్పీడ్ గా వెళ్ళి ప్రమాదం కొని తెచ్చుకోరాధని అన్నారు. మినిమం స్పీడ్ తోనే వెళ్ళి ప్రమాదం లేకుండా ప్రయాణం చేయాలని ఆయన సూచించారు. ఏజెన్సీ లో ఇప్పటికీ గంజాయి సాగు చేయడం, అక్రమ రవాణా తరలింపుకు పిఅల్పడటం మానుకోలేదని ప్రభుత్వం అనేక విధాలుగా హెచ్చరిస్తున్న మార్పు రాకపోవటం పట్ల వారపు సంతకు వచ్చిన వారికి పలు చూసనలు చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, పలువురు ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న,జొన్నలకు మద్దతు ధరలు వెంటనే అమలు చేయాలి...? లేకపోతే భారీ రాస్తారోకో తప్పదు...!!

వామపక్ష,ప్రజాసంఘాలు మరియు కుల సంఘాల హెచ్చరిక...!!

సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి

పిక్కిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం....!!

ముఖ్య అతిథులుగా...!!

గుజ్జుల.గౌరీశ్వర నాయుడు (పారిశ్రామికవేత,సామాజిక కార్యకర్త,వాల్మీకి సంఘ)

వై.నరసింహులు (సి.పి.ఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ)

ఎస్.మజీద్మియా (ఐ.ఎఫ్.టి.యూ,జిల్లా నాయకులు )

అబ్దుల్ రెహ్మాన్ (ఎస్.డి.పి.ఐ,జిల్లా నాయకులు )

అబ్దుల్ రెహమాన్ (ఆవాజ్ కమిటీ,జిల్లా నాయకులు)

కుల సంఘ నాయకులు...!!

ప్రజా సంఘాల నాయకులు...!!

మొక్కజొన్న క్వింటం ధర రూ2400/-కొనుగోలు చేయాలి..?

మహేంద్ర జొన్నలు క్వింటం ధర రూ3770/-కొనుగోలు చేయాలి..?డిమాండ్...!!

లేని పక్షములో ఉద్యమాన్ని మరింత తీవ్రత చేస్తాం హెచ్చరిక..!!




**నందికొట్కూరు ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్)** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో రబీ సీజన్‌లో రైతులు,కౌలు రైతులు పండించిన మొక్కజొన్న,జొన్న పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను వెంటనే అమలు చేసి,తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వామపక్ష పార్టీలు,ప్రజాసంఘాలు మరియు కుల సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.నందికొట్కూరు పట్టణంలోని కామ్రేడ్ వినోద్ మిశ్రా కార్యాలయంలో ఆదివారం సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2,400/- మరియు మహేంద్ర జొన్నకు రూ.3,770/- మద్దతు ధరల ప్రకారం మార్క్‌ఫెడ్ ద్వారా వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు.సామాజిక కార్యకర్త గుజ్జుల.గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ రైతు కష్టానికి గౌరవం ఇవ్వని సమాజం నిలవదు.పండించిన పంటలకు న్యాయమైన ధరలు అందకపోతే రైతు మరింత సంక్షోభంలో పడతాడు.రైతు బతికితేనే దేశం బతుకుతుంది,ప్రజల ఆహార భద్రత కాపాడబడుతుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలి అని స్పష్టం చేశారు.ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కజొన్నను క్వింటాల్‌కు కేవలం రూ.1,750లకు,జొన్నను రూ.2,900లకు మాత్రమే కొనుగోలు చేస్తూ దళారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని బీ.ఎస్పీ నాయకుడు గద్దల.లాజర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ ప్రభుత్వం తక్షణమే స్పందించి మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే,రాబోయే రోజుల్లో వామపక్షాలు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో వై.నరసింహులు (న్యూడెమోక్రసీ)మజీద్ మియా (ఐ.ఎఫ్.టి.యు),షేక్.అబ్దుల్ రహమాన్ (ఆవాజ్),అబ్దుల్ రెహమాన్(ఎస్.డి.పి.ఐ),గూడు సాహెబ్ (బీ.సీ సంఘం),టి.శీలన్న,టి.నరసింహులు,మేకల.శేఖర్,షేక్.అబ్దుల్,సలాం ,ఎస్.బి.బి,నూర్జహాన్,సుల్తానా తదితర నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి



# అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు రక్షణ కల్పించాలి

అటవీ శాఖ సెక్షన్ అధికారి సింహాద్రి




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** వేసవి వేడిమి ప్రభావంతో ఎండలు తీవ్రత ఉష్ణోగ్రత పెరిగి వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో మారుమూల ప్రాంతాల్లో అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున ఆయా ప్రాంత గిరిజన రైతులు, ప్రజలు అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని యూ. చీడిపాలెం అటవీ రేంజ్ సెక్షన్ అధికారి సింహాద్రి అవగాహన కల్పించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాకల రేంజ్ పరిధిలో ఉన్న యూ. చీడిపాలెం సెక్షన్ వెదురునగరం వారపు సంతలో ఆదివారం అడవుల్లో అగ్ని ప్రమాదాలపై నివారణ చర్యలు ప్రజలు తీసుకోనే జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండి అడవులకు రక్షణ కల్పించాలని ఇందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. యూ. చీడిపాలెం మాజీ సర్పంచ్ కోపూరి వెంకటరమణ , ఫారెస్ట్ అధికారి సింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ అవగాహన కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి సింహాద్రి మాట్లాడు అడవుల రక్షణ అందరి బాధ్యత అని వేసవి దృష్ట్యా వాతావరణంలో మార్పులు కారణంగా అగ్ని ప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన చూసించారు. అడవులకు వేటకు వెళ్లి క్రమంలో ఎవరైనా చుట్ట, బీడీ, సిగరెట్ వంటివి తీసుకుని వెళ్లరాదని, అడవుల్లో ఎక్కడా వాటిని ఉపయోగించరాదని తెలిపారు. అనుకోకుండా జరిగే అడవుల్లో అగ్ని ప్రమాదాలపై ప్రజలు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి సంతలో హాజరైన ప్రజలతో అగ్ని ప్రమాదాల నివారణకు తోడ్పడతాం అంటూ( ప్రమాణం ) ప్రతిజ్ఞ చేయించారు. అడవుల రక్షణ అందరి బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చూసించారు. వేసవి వాతావరం రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో ఎక్కడపడితే అక్కడ చూసి చూడనట్టుగా కాల్చిన బీడీ సిగరెట్ వంటివి విసిరేయరాదని తెలిపారు. అలాగే అగ్ని కూడా పెట్టరాదన్నారు. జీడి తోటలు క్లీనింగ్ చేసేటప్పుడు అగ్ని లైన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించి ప్రతి రైతు బాధ్యతగా మెలగాలని కోరారు. అడవుల్లో అగ్ని పడటం వల్ల భూసారం తగ్గి నేల కోత ఏర్పడుతుందని సూచించారు. జంతుజీవరాసులు మంటల్లో చిక్కుకుని ప్రాణ నష్టం వాటిల్లిందనీ తెలిపారు. ఈ వేసవి కాలంలో వేటకు వెళ్లకపోవటమే మంచిదన్నారు. ఎక్కువ మంది గిరి రైతులకు అడవుల మధ్య నుండే రహదారి సౌకర్యం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఈ అగ్ని ప్రమాద ఘటనలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారి సింహాద్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బేస్ క్యాంప్ సిబ్బంది, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందించడమే 'సూర్యఘర్' లక్ష్యం : ప్రత్తిపాటి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతోనే ప్రజలకు ఉచిత విద్యుత్.

తమకోసం పనిచేసే ప్రభుత్వం..నాయకుల కష్టాన్ని ప్రజలు గుర్తించాలి.

రాష్ట్రం కోసం చంద్రబాబు విధ్వంసకర రాజకీయ దుష్టశక్తులతో పోరాడుతున్నారు.

పీఎం సూర్య ఘర్ అవగాహనా సదస్సులో మాజీమంత్రి.



**చిలకలూరిపేట ఏప్రిల్ 12( అఖండ భూమి న్యూస్ ):** తమ సంతోషం, సంక్షేమంతో పాటు, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విధ్వంసకర రాజకీయ దుష్ట శక్తులతో పోరాడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. తమకోసం.. రాష్ట్రం కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుల కష్టాన్ని ప్రజలు గుర్తించాలని, అప్పుడే అవకాశవాద నాయకుల రాజకీయ దుకాణాలు మూతపడతాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అవగాహనా కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట మండలం దండమూడిలో పర్యటించిన ఆయన, గ్రామస్తులు తమ ఇళ్లపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెల్స్ ప్రారంభించి, అనంతరం గ్రామంలో 7లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి సుజల స్రవంతి నీ ప్రారంభించి, లబ్ధిదారులతో మాట్లాడారు. సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను వారికి వివరించిన అనంతరం, గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ప్రత్తిపాటి మాట్లాడారు.

**300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడమే సూర్య ఘర్ ఉద్దేశం**

దళిత, బలహీన వర్గాలతో పాటు, అర్హులైన ఇతర వర్గాల పేదలకు ఉచిత విద్యుత్ అందించాలి.. వారిని సౌర విద్యుత్ వినియోగంవైపు మళ్లించాలన్న సదుద్దేశంతోనే ప్రధాని మోదీ సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి వివరించారు. ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతినెలా తమపై పడే విద్యుత్ బిల్లుల భారం నుంచి ప్రజలు ఉపశమనం పొందవచ్చన్నారు. ప్రతినెలా ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి కోటి కుటుంబాల్లో సౌర కాంతులు నింపాలన్న గొప్ప లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి శ్రీకారం చుట్టాయని ప్రత్తిపాటి తెలియచేశారు. రాయితీతో కూడిన విద్యుత్ ప్రయోజనాలు అందించే పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జాకోబు రాజు, గ్రామ నాయకులు కనపర్తి సుబ్బారావు, గుజ్జనగుడి కృష్ణ, ప్రవీణ్, కరెంట్ డిఇ ఏడుకొండలు, ఏడిఈ అశోక్, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరకాల వాంఛ, దశాబ్దాల కోరికైనా భారతదేశ మహిళల తరుపున ప్రధాని మోదీ కి ధన్యవాదాలు

మహిళా మూర్తులకు ప్రధాని మోదీ ఇచ్చిన మాట ప్రకారం 33 శాతం రిజర్వేషన్ బిల్లు రెండు మూడు రోజుల్లో పార్లిమెంట్ ముందుకు వస్తుంది.







**రాజమహేంద్రవరం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** మహిళా సాధారికత కోసం బీజేపీ పనిచేస్తుంది. మహిళలు ఎదుర్కునే సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు అధికంగా ఉన్న దేశంలో ఆడపిల్ల లక్ష్మీ దేవి గా పరిగణించే విధంగా సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రధాని మోదీ ప్రవేశపెట్టారు గతంలో 1000 మంది పురుషులకు 824 మహిళలు ఉండగా ఇప్పుడు ఆ మహిళల సంఖ్య 1024 కి చేరింది. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రిలో రిజిస్టర్ చేసుకుంటే 7 కోట్ల మహిళలు వైద్యం అందిస్తున్నారు గర్భిణీ స్త్రీలులకు పోష్టిక ఆహారం అందించే మాతృత్య బంధన్ పథకం. 7 ప్రాణాంతకమైన జబ్బులతో శిశువులు మరణించే అవకాశం ఉంది. ఇంద్రధనుష్ పథకం ద్వారా పుట్టిన బిడ్డలను కాపాడుకుంటున్నాం. ఆడపిల్లలు చదువుకు కస్తూరి భాయ్ విద్యాలయాలు ద్వారా విద్య అందించడం. ఆర్ధిక సాధకారిత అందించడం జన ధన యోజన ద్వారా 52 కోట్లు అకౌంట్ తెరిచారు. అకౌంట్ తెరిచిన మహిళలకు ప్రమాదం జరిగితే 30 వేల ఇన్సూరెన్స్ సైతం ఉచితంగా అందిస్తుంది ముద్ర యోజన ద్వారా 10 నుండి 20 లక్షల బ్యాంక్ లు ఎటువంటి పూచీకత్తు లేకుండా లోన్ మంజూరు దేశవ్యాప్తంగా 12 వేలు మరుగుదొడ్లు నిర్మాణం స్టాండ్ అప్ ఇండియా ద్వారా 83 శాతం మహిళలు లాభ పద్దారు. 10 కోట్ల మంది మహిళలు 90 లక్షల సెల్ఫ్ గ్రూప్ లో ఉన్నారు. ప్రతి మహిళా 2 లక్షల రూపాయలు లోన్ తీసుకునే అవకాశం లక్పతి దీదీ ద్వారా నైపుణ్యం పెంపొందిస్తూ, పెట్టుబడిదారులుగా ప్రధాని మోదీ 3 కోట్ల మంది మహిళలు లాభ పద్దారు1088 డ్రోన్స్ మహిళలకు సమకూర్చారు. 9 , 10 శాతం అభివృద్ధి సూచి పెట్టుకున్నామో, మహిళా సాదిరికత ద్వారానే సాధ్యం మహిళలు ను కలుపుకుని వెళ్తే ఆర్థికంగా, సామాజికపరంగా సమాజం ముందుకు వెళ్తుంది రాజకీయంగా మహిళలను ముందుకు తీసుకురావడం ముఖ్యం, 50 శాతం స్తానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ముందుకు వచ్చారు. చట్ట సభల్లో మహిళకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని దశాబ్దాల కోరిక మహిళా రిజర్వేషన్ ప్రవేశబెడుతూనే ఎస్సీ ఎస్సీ రెప్రజెంటేషన్ ఉంటుంది. లోక్సభ లో 15, రాజ్య సభలో 14 శాతం మహిళలు ఉన్నారు. మహిళా అన్ని కోణాలు నుండి ఆలోచించే శక్తి కలది కాబట్టే ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారు. ప్రధాని మోదీ ధైర్య, సాహసాలతో లోక్ సభ లో బిల్లు ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ కల్పించడం అంటే అది దేశ అభివృద్ధి కి దాహోద పడడమే.

# పెసరడ రామాలయ నిర్మాణానికి బీజేపీ నేతల భారీ విరాళం

-రూ. 4వేలు నగదు, 30 బస్తాల సిమెంట్ అందజేత



**గొలుగొండ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కంఠరం పంచాయతీ పెసరడ గ్రామంలో రామాలయం నిర్మాణానికి స్థానిక ప్రజల సహకారం కొనసాగుతోంది. ఈనేపథ్యంలో అనకాపల్లి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా సెక్రటరీ తోమ్మంద్రు అప్పారావు తన సొంత నిధులతో రూ.4వేలు నగదు విరాళంగా అందించారు. అలాగే గొలుగొండ మండలం బీజేపీ అధ్యక్షుడు సరమండ లోవరాజు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 30 బస్తాల సిమెంట్‌ను రామాలయ నిర్మాణానికి అందజేశారు. గత నెలలో పెసరడ గ్రామంలో జరిగిన బీజేపీ శ్రేణుల అభినందన సమావేశంలో గ్రామ పెద్దలు రామాలయం నిర్మాణానికి సహాయం చేయాలని కోరగా, దీనికి స్పందించిన నాయకులు ఈ విరాళాలు అందజేశారు. వారి సేవా భావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఇలాంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినందుకు దైవ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. రామాలయ నిర్మాణానికి ప్రజల నుంచి కూడా విరాళాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతోందని స్థానికులు తెలిపారు.

## మహానంది క్షేత్ర పరిధిలో కాకతీయ కమ్మ కమ్యూనిటీ వసతి గృహాలను ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి







**మహానంది, శ్రీశైలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మహానందికి పలు కార్యక్రమాలకు పాల్గొన్నారు ముందుగా బుడ్డా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహానంది మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గాజుల పల్లె టిడిపి నాయకురాలు శశికళ కొండారెడ్డి, టిడిపి నాయకులు క్రాంతికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారునేడు మహానంది క్షేత్రం నందు జరిగిన నూతన కాకతీయ కమ్మ సత్రం వసతి గదులు మరియు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

# శ్రీ స్వామి అమ్మవారి పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## హిందూ దేవాలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ప్రత్తిపాడు ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** హిందూ దేవాలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చి దిద్దుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆలయాల్లో భక్తులకు సౌకర్యాల కల్పనే తమ ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రముఖ రత్నగిరి పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడానికి ఆదివారం విచ్చేశారు. తొలుత సత్యదేవుడిని ఆయన దర్శించు కున్నారు. మంత్రి ఆనంకు ముందుగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, రత్నగిరి దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు, అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. దేవస్థానం చైర్మన్ రోహిత్ శ్రీ స్వామివారి శేష వస్త్రం, ఈవో శ్రీ స్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. తదుపరి దేవస్థానంలో సీతారామ సత్రం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. స్థానిక టోల్ గేట్ నుండి సెంటినరి కాటేజ్ వరకు నిర్మించిన రెండో మెట్ల మార్గాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భక్తుల సౌకర్యాలే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇదే రోజున ఆయన రాజమహేంద్రవరంలో రాబోయే గోదావరి పుష్కరాల పనులకు సంబంధించి భూమి పూజ నిర్వహించి, అభివృద్ధి పనులకు ముహూర్తం ఖరారు చేశారు. స్థానిక ఎస్పై శ్రీహరిబాబు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది

బండారు శంకర్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి



**ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు యువకులు వజ్రాయుధంగా మలుచుకొని మానవ హక్కులను పరిరక్షించు కోవాలని అఖిలభారత సమాచార హక్కు చట్ట రక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాలు వాటి ఖర్చుల వివరాలు బహిర్గతం చేయడంలో ప్రతి అంశం ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశద్వారం వద్ద సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలి అందులో సంబంధిత అధికారి హోదా ఫోన్ నెంబర్లు స్పష్టంగా పేర్కొనాలి సమాచారం కోసం కార్యాలయ సమాచార అధికారికి 6(1) ప్రకారము దరఖాస్తు పెట్టుకోవాలి 30 రోజులలో సమాచారం అందించని పక్షంలో ఆపిలేట్ అధికారికి ఆపిల్ చేసుకోవాలి అప్పటికి సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ కు అప్పిలు చేసుకోవచ్చును ఈ చట్టం గురించి తెలియక విద్యార్థులు యువకులు, కార్యాలయాలు చెట్టు తిరుగుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఈ ఈ చట్టం అందరికీ తెలిపేందుకు దోమకొండ మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 9397312396 నంబర్ను సంప్రదించవచ్చునని ఆయన వివరించారు.

# మరో రెండు వందేభారత్ స్లీపర్ రైళ్లు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్);** బెంగళూరు, ముంబై మధ్య వందేభారత్ స్లీపర్ రైళ్లు త్వరలో తేదీ ప్రకటించనున్న రైల్వే శాఖ ఈ ఏడాది చివరినాటికి.. 12 వందే భారత్ స్లీపర్ రైళ్లు నడపాలని ప్రణాళిక చేశారు.

## భువనగిరి - వలిగొండ( వయ మోత్కూర్ ) బస్సు సౌకర్యం కల్పించాలి : ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి వినతి



**వలిగొండ కళ్లెం బాలకృష్ణ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి నుండి వలిగొండ మీదుగా మోత్కూర్ కు ప్రతిరోజు మూడు పూటల బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ ఈ రూట్లో బస్సు సౌకర్యం లేక సామాన్య ప్రజలు, విద్యార్థులు, మరియు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఉదయం, మధ్యాహ్నం మరియు సాయంత్రం వేళల్లో బస్సు నడిపితే ప్రయాణికులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని వారు వివరించారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాటం సమితి నాయకులు మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యలయాలకు సెలవు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఏప్రిల్ 14 (మంగళవారం) నాడు దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులకు సెలవు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (ఐశీూ) ఈ మేరకు అధికారిక సర్క్యులర్ జారీ చేసింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు ఏప్రిల్ 14న మూసివేయబడనున్నాయి.

# మరణించిన వారి ఆధార్‌ను ఆన్‌లైన్‌లో డీయాక్టివేట్ చేయండి ఇలా!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** మరణించిన వారి ఆధార్‌ను ఆన్‌లైన్‌లో డీయాక్టివేట్ చేయండి ఇలా! ఆధార్ కార్డు నిత్య జీవితంలో తప్పనిసరిగా మారింది. మరణించిన వారి ఆధార్ కార్డులు దుర్వినియోగం కాకుండా, సైబర్ మోసాలు, ఆర్థిక లావాదేవీల దుర్వినియోగం వంటి ప్రమాదాలను నివారించేందుకు యు ఐ డి ఏ ఐ ఆన్‌లైన్‌లోనే 'డీయాక్టివేట్' చేసే ప్రక్రియను తీసుకొచ్చింది. 'మై ఆధార్' పోర్టల్ ద్వారా కుటుంబ సభ్యుల్లో ఒకరి ఆధార్‌తో లాగిన్ అయి, 'రిపోర్టు డెత్ ఆఫ్ ఏ ఫ్యామిలీ మెంబర్ ఆప్షన్‌ను ఎంచుకుని, మరణించిన వ్యక్తి వివరాలు, మరణ ధృవీకరణ పత్రం అప్‌లోడ్ చేయాలి. యు ఐ డి ఏ ఐ ధృవీకరించిన తర్వాత మృతుడి ఆధార్‌ను శాశ్వతంగా డీయాక్టివేట్ చేస్తుంది.

# ఎండలతో మండిన రాష్ట్రం...200 మండలాల్లో 40 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు..!

పొట్టిపాడులో అత్యధికంగా 44.7 డిగ్రీలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** అమరావతి, విశాఖపట్నం: రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. 200 మండలాల్లో శనివారం 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడప జిల్లా పొట్టిపాడులో 44.7, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 44.3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో శనివారం పలుచోట్ల వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా ఉరుములు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోలవరం, ఏలూరు జిల్లాల్లోని 19 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 35 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని తెలిపింది.

# జర పట్టించుకోండి కరెంటు సార్లు

-ప్రాణ నష్టం జరిగితే అసలుకే ప్రమాదం..

-ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదట..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి శివారు సెయింట్ పాల్ స్కూల్ వద్ద బైపాస్ రోడ్డు పనులు జరిగే సమయంలో ఏదో గుర్తు తెలియని గూడ్స్ వెహికల్ తగిలి సిమెంటు విద్యుత్ స్తంభం ఒకవైపు వంగిపోయింది, ఎవరి మీద పడుతుందో కూడా తెలియని పరిస్థితి. స్కూల్ బస్సులు అదే దారిన వెళుతుంటాయి. ఆ సమయంలో విద్యుత్ స్తంభం స్కూల్ బస్సు మీద, వాహనదారులపై పడితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వాహనదారులు, విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ వారు చేసే పనే కదా, మా ఇంటి పనులు చేయమంటున్నామా అని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఒక గంట సేపు కష్టపడితే పెద్ద సమస్య పరిష్కారమవుతుందని, ఎలాంటి ప్రాణ నష్టం జరగకముందే విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు చేయాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అఖండ భూమి

సోమవారం 13-04-2026

## లాభాలు వారికి... రోగాలు మాకా...

కొనసాగుతున్న మల్లయ్యపేట వాసుల నిరసన దీక్షలు

మార్మోగిన సేవ్ మల్లయ్య పేట- సేవ్ రాజమండ్రి నినాదాలు

రేపు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించనున్న స్థానికులు







**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 12: అఖండ భూమి;** ఇష్టారాజ్యంగా అధిక లోళ్ళతో అక్రమంగా ఇసుకను తరలిస్తూ దుమ్ము ధూళిమయంగా మల్లయపేట ప్రాంతాన్ని చేస్తున్న ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని మల్లయ్యపేట వాసులు చేస్తున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ బీసీ సెల్ అధ్యక్షులు పీతా రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసన దీక్షలో సేవ్ మల్లయ్యపేట- సేవ్ రాజమండ్రి పేరుతో నినాదాలు హోరెత్తాయి. ఇసుక మాఫియా లాభాలు పొందుతూ ఆ లారీల ద్వారా వచ్చే దుమ్ము దూళికి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన మండిపడ్డారు. సేవ్ మల్లయ్య పేట- సేవ్ రాజమండ్రి పేరుతో స్థానికుల నుంచి సంతకాలు సేకరించామని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి ఆమెకు వినతిపత్రం సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక మాఫియా చెలరేగిపోతుందని ఆయన అన్నారు. వారి సంపాదన తప్ప ప్రజల కష్టాలు, బాధలు, సమస్యలు పాలకులకు పట్టడం లేదని అధికారులు కూడా వారి ఆగడాలకు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు.

## నాతవరం వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో జక్కు వారి వివాహానికి హాజరైన నర్సీపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆదివారం ఆయనతోపాటు స్థానిక నాయకులు మాజీ నాతవరం గ్రామ ఉప సర్పంచ్ కరక అప్పలరాజు ఇట్టం శెట్టి శ్రీనివాస్ బండారు నాయుడు తదితరులు పాల్గొని వివాహ దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో మిన్నంటిన బీసీ ధర్మదీక్ష: రెండో రోజుకు చేరిన రామచంద్ర యాదవ్ పోరాటం



**మంగళగిరి, యర్రగొండపాలెం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరి పట్టణంలో బీసీ వై పార్టీ అధినేత ఓడే రామచంద్ర యాదవ్ చేపట్టిన 'బీసీ ధర్మదీక్ష' రెండో రోజుకు చేరుకుంది. బీసీల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ పోరాటానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. మొదటి రోజు కంటే రెండో రోజు జనం భారీ సంఖ్యలో తరలిరావడంతో మంగళగిరి పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై రామచంద్ర యాదవ్ గళమెత్తుతుంటే, ప్రజలు జై హో బీసీ అంటూ రెట్టింపు ఉత్సాహంతో మద్దతు పలుకుతున్నారు. ఈ దీక్ష బీసీ వర్గాల్లో నూతన చైతన్యాన్ని నింపుతోంది. ఈ ధర్మదీక్షా కార్యక్రమంలో పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులిమి ఆత్మారాములు పాల్గొని తన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రామచంద్ర యాదవ్ నాయకత్వాన్ని బలపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకు మాత్రమే కాదని, రాజ్యాధికారంలో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి లభిస్తున్న ఈ మద్దతు చూస్తుంటే రాబోయే రోజుల్లో బీసీల గళం మరింత బలంగా వినిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## దేవాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో

ఉదయం 10 గంటలకి,శ్రీశైలం మండలం ప్రాజెక్టు

కాలనీలోని చెంచుల ఆరాధ్య దైవమైన బయన్న

స్వామి దేవాలయం లో, విద్యార్థుల అక్షరాభ్యాసం





**శ్రీశైలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** పెద్దలు అయినటువంటి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ శ్రీ దాసరి శ్రీనివాసులు కి నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తూ..! పెద్దల ఆదేశాల మేరకు ఈరోజు అనగా 12వ తేదీ ఏప్రిల్ 2026 శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని, శ్రీ బయన్న స్వామి దేవాలయంలో ఉదయం 10 గంటల నుండి 11 మంది చిన్నారులకు శాస్త్రక్తంగా .. దేవాదాయ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో, శ్రీ శ్రీ శ్రీ పీఠాధిపతి శివ రుద్ర స్వామీజీ , వేద పండితులు శ్రీ చందు స్వామి, ఆధ్వర్యంలో చిన్నారుల అక్షరాభ్యాసం జరుపుకోవడం అయినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చెంచు గుడాల ప్రజలు మరియు బయన్న స్వామి ఆలయ నిర్వాహకులు మూగన్న గారు, వట్టి వెంకట్ రెడ్డి గారు మరియు సమాజ సేవకులు ఈ విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది. శ్రీ బయన్న స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఘనవిజయంగా హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నంద్యాల జిల్లా కో -ఆర్డినేటర్ అంతిరెడ్డి అరవింద రెడ్డి జరిపించారు.

## వైభవంగా గంగిరెడ్డిపాలెంలో రాములు వారి 16 రోజుల పండుగ వేడుకలు

వేలాదిమంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం





**మాచవరం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 16 రోజుల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాచవరం గ్రామానికి చెందిన చింతా సాంబయ్య కొత్త శ్రీనివాసరావు దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు గత మాసంలో 27వ తేదీన శ్రీరామనవమి వేడుకలు గంగిరెడ్డిపాలెంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వామివారి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

అధికారికంగా గ్రామసభలు, పాఠశాలల్లో

ఉత్సవాల నిర్వహణ

పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంగరంగ

వైభవంగా జయంతి వేడుకలు



**గొలుగొండ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం గొలుగొండ మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఈ ఉత్సవాలు ఘనంగా జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత సన్నాహాలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం సర్పంచుల పదవీకాలం ముగియడంతో, మండలంలోని ప్రత్యేక అధికారులు ఈ వేడుకల నిర్వహణ బాధ్యతలను స్వీకరించి, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమన్వయం చేస్తున్నారు. దళిత సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు మరియు ప్రతిభా సన్మానాలు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు, ఆయన ఆశయాలను చాటిచెప్పేలా ప్రబోధ సభలు, భారీ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు అంబేద్కర్ సేవా సంఘాలు, అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏయిమ్), జైభీమ్ సేన వంటి సామాజిక సంస్థలు కూడా ఈ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను, సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తులను ప్రత్యేకంగా సన్మానించనున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసి, వేడుకలు ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకుంటోంది. ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పేద ప్రజల అభివృద్ధికై పరితపించిన నాయకుడు దివంగత నేత వరుపుల రాజాని వరించిన అవార్డు






**ప్రత్తిపాడు ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ బంజారా హిల్స్ హోటల్ కత్రియాలో శనివారం జరిగిన ఏ ఎన్ ఎన్ 2026 అవార్డు రాజా కుటుంబ సభ్యులు అవార్డు అందుకున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు జి కిషన్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందుకున్నారు. రాజా బ్రతికున్న కాలంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించి, విద్య వైద్య పరంగా ఆయన చేసిన సేవలను గుర్తించిన ఏఎన్ఎన్ మహా పత్రిక ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును బహూకరిశీచింది. అవార్డు అందుకున్న వారు సోదరి కొమ్ములు క్రాంతి. మేనకోడళ్ళు. కొమ్ముల రమ్య. కొమ్ముల శ్రావణి. నిత్యం వెన్నంటే ఉంటున్న. అంబటి రాంబాబు. అమర్నాథ్ రెడ్డి. గరికపాటి సురేంద్ర కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గంలో ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆగని గుండె చప్పుడు దివంగత నేత వరుపుల రాజా అభిమానులందరూ రాజన్న అని పిలుచుకుంటారు. ప్రజలందరూ రాజాని అంతగా అభిమానించడానికి కారణము లేకపోలేదు. స్వార్థంతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు కాదు వరుపుల రాజా ఆస్తులకే ప్రాధాన్యత ఇచ్చిన మానవుడు కాదు అంతకుమించిన బలమైన నమ్మకంతో బడుగు బలహీనత వర్గాల గుండె చప్పుడు అయిన మహనీయుడు వరుపుల జోగిరాజు అలియాస్ రాజా. నియోజకవర్గంలో వందమంది నిపుణులైన వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి పదివేల మందికి వైద్య సహాయము అందించాడంటే మామూలు విషయం కాదు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి నోట్స్ లు, పెన్నలు ప్రతి సంవత్సరం ఆయనే అందించేవారు. ప్రతినిత్యం విద్యా వైద్య పరంగా పేదలకు సహాయం అందిస్తూ సంతృప్తి పొందేవారాయన. ఎంతోమంది పేదల గుండెకు వైద్య చికిత్సలు చేయించిన ఆయన, అలసిపోయిన తన గుండెను పదిలంగా చూసుకోవడం మరచిపోయారు. ప్రతి నిత్యము పేదల అభ్యున్నతికై తపించే రాజన్న చిన్న వయసులోనే గుండెపోటుకు గురై తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఆయన సేవలను గుర్తించిన ఏ ఎన్ ఎన్ మహా పత్రిక 2026 అవార్డును సగౌరవంగా ప్రకటిస్తున్నాము. ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదశంకర్ల పూడి గ్రామంలో వరుపుల జోగిరాజు అలియాస్ రాజా 14-08-1975 వ సంవత్సరములో జన్మించారు. రాజా తండ్రిగారైన తమ్మా రావు గారు ఆ గ్రామంలో భూస్వామి. రాజా గారి తాతగారైన వరుపుల జోగిరాజు ప్రత్తిపాడు నియోజకవర్గము నుండి శాసన సభ్యునిగా పని చేశారు. రాజకీయ నేపథ్యము ఉన్న కుటుంబంలో జన్మించిన రాజా గారు

**2003లో రాజకీయాల్లోకి ప్రవేశించారు.**

2005లో ఎంపీటీసీగా గెలిచి ప్రత్తిపాడు ఎంపీపీగా ఎన్నికయ్యారు. 2012లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా ఆప్కాబ్ వైస్ చైర్మన్ గా పని చేశారు. చిన్నతనము నుండే రాజకీయాలపై అవగాహన పెంచుకున్న రాజా సామాజిక కార్యక్రమాలపై, ఆసక్తి కలిగి ఉండేవారు. తన తండ్రి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ స్థాపించి, నియోజకవర్గంలోని పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థికంగా సహాయం చేస్తూ ఎన్నో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసేవారు. విద్యా వైద్యపరంగా ఎంతోమందికి సహాయం అందించేవారు. ఎన్నో జాబ్ మేళా నిర్వహించి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించారు. ఆయన బ్రతికున్న కాలంలో ప్రతి విద్యా సంవత్సరము నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను నోట్స్ లు పెన్నలు అన్ని ఆయనే సమకూర్చేవారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రతీపాడు శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. తన సొంత డబ్బులతో ఎంతోమంది పేదలకు గుండె శస్త్ర చికిత్సలు చేయించిన వరుపుల రాజా చిన్న వయసులోనే 45 ఏళ్లకే 04-03-2023 సంవత్సరములో గుండెపోటుతో ఈ లోకం విడిచి వెళ్లిపోయారు. రాజా సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాజా భార్య అయిన వరుపుల సత్య ప్రభ కు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్తిపాడు అసెంబ్లీ టికెట్ కేటాయించారు. అత్యధిక మెజార్టీతో గెలు పొందిన సత్య ప్రభ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెడుతూనే, మరోవైపు తన భర్త రాజా యొక్క ఆశయాలను కొనసాగిస్తూ మంచి ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు. తన భర్త లేని లోటు తీర్చాలని లోలోపల తపన పడుతూ ఉండేవారు సత్యప్రభ రాజా 2024. అసెంబ్లీ ఎలక్షన్లో కార్యకర్తల కోసం రాజా సతీమణి వరుపుల సత్య ప్రభ రాజా ను ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి నాయకురాలుగా నిలబెట్ట రాజాపై ఉన్న అభిమానంతో సత్య ప్రభను ఎంతో ఘన మెజార్టీతో గెలిపించి కుని నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీకి సత్య ప్రభను పంపించారు అసెంబ్లీలో అడుగుపెట్టిన మొదటి రోజే రాజన్న ఆశయ సాధనే లక్ష్యంగా తీసుకుని ఎన్నడూ లేని విధంగా ఎంతో అభివృద్ధి పాలన చేస్తున్నారు ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు కేటాయించినప్పటికీ అవినీతి పాలన కాదు అభివృద్ధి పాలన అని నిరూపించిన ఏకైక ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ రాజా ప్రతిపాడు నియోజకవర్గ ప్రజల్లో నిలిచారు రాజా లేరు అనే భావన ఎప్పుడు కలగ లేదు కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారిని శత్రువుల్ని కూడా చెంత చేర్చుకుని భర్త ఆశయాలకే ప్రాధాన్యత ఇస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాని ఏ ఎన్ ఎన్ మహా పత్రిక అభినందిస్తుంది.

## ఒలింపియాడ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ వరుసగా 4 వ సారి అవార్డ్ అందుకున్న వివేకానంద రామ కృష్ణ



**మాచవరం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈ అభ్యాసు హైద్రాబాద్ వారు నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్ష (=బివీవీ) లో రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్,సైన్స్ (=బివీ) లో రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంక్, ఇంగ్లీష్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (౦ బిజూూ)లో రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంక్ సాధించిన సందర్భంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న వివేకానంద స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించిన సందర్భంగా ఆదివారం ఉదయం గుంటూరు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో అవార్డ్ ఫంక్షన్ ఘనంగా జరిగిందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా మాజీ మీాజ లు లక్ష్మణ్ రావు,ూ.ూ రామ కృష్ణ,ణ=ణూ మాజీ ఛైర్మన్ ప్రస్తుత ఏపీ ప్రభుత్వ స్పేస్ సలహాదారు సతీష్ రెడ్డి ,గజ్జల శ్రీనివాసరావు మొదలైన వారు హాజరు అయి విజయవంతం చేశారు అని ఈ అభ్యస్ అకాడెమీ ఫౌండర్ ఫణి పవన్ తెలిపారు.

## గూడూరి వారి వివాహ వేడుకలలో తాటిపర్తి



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని తిరుమలగిరి కాలనీలోని గూడూరి వారి వివాహ వేడుకలలో నియోజకవర్గ వైసిపి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆదివారం నాడు ఈ వివాహ వేడుకలలో పాల్గొని నవదంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో ఆయనతో పాటు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక ఆలయం ప్రారంభోత్సవం







**నాతవరం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన నాతవరం బీసీ కాలనీలో శ్రీబాలవరసిద్ది వినాయక ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.38 గంటలకు దేవాలయ ప్రారంభం, ప్రాణప్రతిష్ఠ మహోత్సవంను వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం విగ్రహ దాత ధానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సాగి వెంకట సత్యరమాదేవిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వై.తారకేశ్వరరావు, మాజీ ఎంపిపి నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స మాజీ సర్పంచ్ గోలగాణి రాణి పైల పోతురాజు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గన్నారు.

## శ్రీశైల దేవస్థానం ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం






**శ్రీశైలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం పలు అంశాలపై దేవస్థానం ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ విశ్రాంత ఫ్యాకల్టీమెంబర్ డి.శివ ప్రసాద్ , ఆయా అంశాల గురించి దేవస్థానం ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శిక్షణా యొక్క ఆవశ్యకతను,లక్ష్యాలను వివరించారు , ఉద్యోగులు శిక్షణా పొందడం వల్లన ఎప్పటికప్పుడు మరింత సామర్థ్యాన్ని పొందే అవకాశం ఉందన్నారు. శిక్షణా లో ఆయా అంశాల గురించి క్షుణ్ణంగా తెలుసునే అవకాశం ఉందన్నారు, రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికతను ఉద్యోగులు అందిపుచ్చుకోవాలన్నారు. తర్వాత శిక్షకులు. శివ ప్రసాద్ రోజువారీ పరిపాలన అంశాలను వివరించారు, ముఖ్యంగా వారు ఉద్యోగుల ప్రవర్తన నియమావళి , క్రమశిక్షణ చర్యలు, ఫండమెంటల్ రూల్స్ , వేతనాల బిల్లు రూపొందించే విధానం, డిస్ట్రిక్ట్ ఆఫీస్ మ్యాన్యువ ల్ అంశాల గురించి వివరించారు అదేవిధంగా డి ఓ ఎం, పి ఆర్ రూల్స్ ఆఫీస్ నోటింగ్, ఆఫీస్ డ్రాఫ్టింగ్ ,మొదలగు అంశాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధిపతులు,విభాగాల పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లుజూనియర్ అసిస్టెంట్లు రికార్డు అసిస్టెంట్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బంధం (చరిత్ర చరపని అనుబంధం) త్వరలో రిలీజ్

ఫ్యామిలీ ఎమోషనల్ ఫోక్ సాంగ్




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** బంధం (చరిత్ర చరపని అనుబంధం) ఫ్యామిలీ ఎమోషనల్ ఫోక్ సాంగ్ త్వరలో రిలీజ్ చేసేందుకు దర్శక నిర్మాత కళావతి మెగా ఈవెంట్స్ అధినేత చరణ్ ప్రభాకర్ చిరుగూరి ఏప్రిల్ 13 పుట్టినరోజు సందర్భంగా ఏపిఎన్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్న బంధం (చరిత్ర చరపని అనుబంధం) ఫ్యామిలీ ఎమోషనల్ ఫోక్ సాంగ్ త్వరలో రిలీజ్ కానుంది అని తెలిపారు చరణ్ ప్రభాకర్జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈ ఫోక్ సాంగ్ సంబంధించి ఏప్రిల్ 13వ తారీఖున ఫైనల్ ఆర్టిస్ట్ పోస్టర్ లాంచింగ్ జరుగును ఈ సాంగ్ లో ప్రధాన పాత్రలో చరణ్ ప్రభాకర్ హీరోయిన్ గా కళావతి మెగా ఈవెంట్స్ యాంకర్ ఉ ఆర్గనైజర్ వాడపల్లి అనూష, నటీనటులుగా సోను, కృష్ణ, స్నేహ, సునీత స్టీవెన్ బడుగు కృష్ణ నటీనటులుగా చేస్తున్నారు ఈ సాంగ్ ప్రొడ్యూసర్స్, చిరుగూరి నాగ చరణ్ తేజ్, నాగ విక్రం, తనుశ్రీ , మ్యూజిక్ డైరెక్టర్ ఏ ఆర్ సన్నీ, లిరిక్స్ రైటర్ శ్రీధర్ మెయిల్ అండ్ ఫిమేల్ సింగర్స్ ప్రముఖ యూట్యూబ్ స్టార్స్ సింగర్స్, సుమన్, మమతా రమేష్ ఈ సాంగ్ త్వరలో ప్రేక్షకుల ముందుకి రానున్నది అని డైరెక్టర్ చరణ్ ప్రభాకర్ తెలిపారు హీరోయిన్ అనుష మాట్లాడుతూ ఈ సాంగ్ ఎంతోమంది కి సంసారంలో చిన్న చిన్న మిస్ అండర్స్టాండింగ్ వల్ల సంసారాలు కోల్పోయే వారికి మంచి మెసేజ్ ని ఇవ్వబోతున్నాం ఈ సాంగ్ తర్వాత సమాజానికి ఉపయోగపడే మంచి సాంగ్స్ మేము చేస్తూనే ఉంటాం అని తెలిపారు ఈ సాంగ్ ని అందరూ ఆదరిస్తారని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను అని అనుష తెలిపారు పోస్టర్ లాంచింగ్ రోజున సాంగ్ రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ చేస్తామని ప్రముఖ నటులు సీనియర్ జర్నలిస్ట్ బడుగు కృష్ణ తెలిపారు

# మెట్టుచింత ఉలిగోగుల రోడ్డుపై జరుగుతున్న దుష్ప్రచారం అవాస్తవం

ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు

స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం

సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో రోడ్లకు మహర్దశ

మట్టి రోడ్డు లేని కొన్ని గ్రామాని అభివృద్ధి చేస్తున్న ఘనత మా ప్రభుత్వానిది



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం సొసైటీ అధ్యక్షులు,జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు ధర్మవరంలో ఆయన నివాసంలో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధర్మవరం,లింగంపర్తి సొసైటీల అధ్యక్షులు దాసం శేషారావు, పెంటకోట మోహన్,శంఖవరం,ప్రత్తిపాడు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్, రామకుర్తి కామేష్ మాట్లాడుతూ మెట్టుచింత,ఉలిగోగుల రోడ్డు నిర్మాణంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేసారు.మెట్టుచింత-ఉలిగోగుల రోడ్డులో క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ కోసం తాత్కాలికంగా తీసిన గొయ్యిని చూపిస్తూ కొంతమంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.సంబంధిత అధికారులు కూడా ఆ రోడ్డుని పరిశీలించి ఎలాంటి నాణ్యత లోపం లేదని స్పష్టం చేశారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మరియు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు.ముఖ్యంగా మట్టి రోడ్లు కూడా లేని గ్రామాల్లో సైతం బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా జరగడాన్ని జీర్ణించుకోలేకనే అసత్య ప్రసారాలు చేస్తున్నారన్నారు.దుష్ప్రచారాలు చేసినా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఆగదని,ప్రజలకు ఉపయోగపడే పనులు కొనసాగుతూనే ఉంటాయని జనసేన నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగిరెడ్డి మణికంఠ,పలివెల వెంకటేష్,మాగాపు వీరబాబు,అచ్చే వీరబాబు,తేజ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక దుచారాలను రూపుమాపేందుకు కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే

పూలే 199వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బిసి నాయకులు మార్గాని నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు





**రాజమహేంద్రవరం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** సమాజంలోని సాంఘిక దురాచారాలను కుల వివక్షత రూపుమాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జెఎసి చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా గోదావరి గట్టున ఉన్న పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ బీసీ సెల్ అధ్యక్షులు పీతా రామకృష్ణ ఆధ్వర్యంలో జాగృతి బ్లడ్ బ్యాంక్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ జ్యోతి రావు పూలే ద్విశత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి జ్యోతిరావు పూలే ఛాన్స్ విగ్రహాన్ని పూలే చైతన్య వేదిక అధ్యక్షులు నయనాల కృష్ణారావు, బొమ్మన రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విగ్రహం ప్రారంభోత్సవానికి గవర్నర్ సుశీల్ కుమార్ షిండే హాజరయ్యారని తెలిపారు. మడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన పూలే విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పూలే విగ్రహం ఎదురుగా ఉన్న 13 గజాల స్థలాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ మాధవి లత సహకారంతో మాజీ ఎంపీ భరత్ రామ్ రూ 3.50 కోట్లు ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు కేటాయించి పులే, అంబేద్కర్ భవనం నిర్మాణం చేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానవంతులు అవ్వడానికి పూలే,అంబేద్కర్ భవనం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూలే అంబేద్కర్ ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు కృషి చేశారని అన్నారు అడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి విద్య ఒక్కటే మార్గమని మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతుందని అన్నారు. దళితులకు చెందిన మృదేహాన్ని గ్రామం రోడ్డుపై నుంచి తీసివేయకుండా కట్టడి చేశారని అన్నారు. 72 సంవత్సరాల చరిత్రలో ఒక బీసీ వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ రాజమండ్రి ఎంపీగా విజయం సాధించి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆయన హయాంలోనే రూ 3.50 కోట్లు తో పూలే, అంబేద్కర్ భవనం నిర్మాణం చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసి వెంకట్రావు, మార్గాని సురేష్, పాలు విజయలక్ష్మి, అరె చిన్ని, తిరగాటి దుర్గ, శంకిస భవాని ప్రియ ముప్పన శ్రీను, మునీశ్వరరావు, పంపన శ్రీను, మహ్మద్ షబ్బీర్, సుందర్ సింగ్, సూరిబాబు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# శీర్షిక: దొడ్డి కొమురయ్య వారసత్వానికి గౌరవమేది?

**ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో నిజాం రజాకార్ల తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి, ఆయన చేసిన ప్రాణత్యాగం తెలంగాణ వ్యాప్తంగా దొరల గడీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. నాటి సాయుధ పోరాటానికి నాంది పలికిన ఆ వీరుడి స్ఫూర్తి, నేటికీ అనేక సామాజిక, రాజకీయ పోరాటాలకు ఇంధనంగా నిలుస్తోంది. దుడ్డుకర్ర పట్టి, గొడ్డలి చేబూని ఆయన సాగించిన పోరాటం ఒక కులానికో, వర్గానికో పరిమితం కాదు; అది మొత్తం తెలంగాణ జాతి ఆత్మగౌరవ ప్రతీక. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మహనీయుడి వారసత్వాన్ని, స్మృతిని గౌరవించుకోవడంలో మనమెక్కడ ఉన్నామనేది అతి పెద్ద ప్రశ్న? ముఖ్యంగా, ఆయన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం తీరుపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొమురయ్య త్యాగాలను స్మరించుకోవడం, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సగటు కురుమ బిడ్డ బాధ్యతగా భావిస్తుంటే, సంఘం అగ్రనేతలు మాత్రం కంటితుడుపు చర్యలతో కాలం వెళ్లదీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### వారసులకు దక్కని గౌరవం

ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన విస్తృత ప్రచారం, ప్రజల నుండి వ్యక్తమైన ఒత్తిడి కారణంగా రాష్ట్ర కురుమ సంఘం కొమురయ్య గారి జయంతి, వర్ధంతులను నిర్వహించడానికి ముందుకు రావడం శుభపరిణామం. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆయన ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం హర్షణీయం. కానీ, ఈ ప్రక్రియలో రాష్ట్ర కురుమ సంఘం అవలంబిస్తున్న విధానాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీలో, ఆయన ప్రత్యక్ష వారసులకు సముచిత స్థానం కల్పించకపోవడంపై సర్వత్రా విస్మయానికి గురిచేసింది. ఆ మహనీయుడి రక్తసంబంధీకులను కేవలం ఒక సాధారణ సభ్యునిగా పరిమితం చేయడంపై సోషల్ మీడియా సహా అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఉత్సవ కమిటీ చైర్మన్ పదవికి లేదా ఇతర కీలక బాధ్యతలకు ఆయన కుటుంబ సభ్యులే అత్యంత అర్హులు కారా? ఇతర సామాజిక వర్గాలు తమ మహనీయుల కుటుంబాలను గుండెల్లో పెట్టుకుని గౌరవిస్తుంటే, మన సంఘం మాత్రం వారిని విస్మరించడం వెనుక ఉన్న వ్యూహమేమిటి? ఇదే కుటుంబం నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో ముగ్గురిని కోల్పోయారు. మరి అలాంటి కుటుంబాన్ని అవమానించడం ఎంత వరకు కరెక్ట్ అనే వాదనలు వినిస్తున్నాయి. కనీసం వారి కుటుంబానికి సముచిత గౌరవం ఇద్దాం అన్న సోయి లేకపోవడంపై కురుమ సంఘం







నేతలపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు.

### భవనం ఉంది.. బాధ్యత ఎక్కడ?

హైదరాబాద్‌లోని కోకపేటలో గత ప్రభుత్వం కురుమ సంఘానికి కేటాయించిన 5 ఎకరాల విలువైన భూమిలో నిర్మించిన హాస్టల్ భవనానికి 'దొడ్డి కొమురయ్య కురుమ భవనం' అని పేరు పెట్టడం సంతోషకరం. కానీ, ఇక్కడా ఇదే వివక్ష పునరావృతమైంది. ఆ భవన నిర్వహణ కమిటీలో కానీ, ట్రస్టులో కానీ దొడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులకు స్థానం కల్పించలేదు. వారి పేర్లు కనీసం శిలాఫలకంపై కూడా ఎక్కించడానికి నిర్వాహకులు ఇష్టపడలేదు. వారు కోటీశ్వరులు కాకపోవడమే వారు చేసిన పాపమా? లేక సంఘం నేతల ప్రాపకం కోసం బానిసల్లా బతకకపోవడం వారి తప్పా? నిజాం పాలనలో, తదుపరి ఉద్యమాల్లో దొడ్డి కొమురయ్య గారి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా సర్వం కోల్పోయింది. ఇంతవరకు రాష్ట్ర సంఘం ఆ కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవు. వారికి కనీస మద్దతు అందించడంలో విఫలమైంది. ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు, కొమురయ్య గారి ఆశయాలకు జరుగుతున్న అవమానం. కొంతమంది స్వార్థపరులు, పైరవీకారులు కుల సంఘాన్ని తమ రాజకీయ ఎదుగుదలకు వాడుకుంటున్నారు తప్ప, కుల వికాసానికి లేదా మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయడం లేదనేది నగ్న సత్యం.

**చేయవలసినవి ఇవే:**

కొమురయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలంటే, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలంటే తక్షణమే కొన్ని చర్యలు చేపట్టాలి:

1. కమిటీల పునర్వ్యవస్థీకరణ: ప్రస్తుతం ఉన్న దొడ్డి కొమురయ్య ఉత్సవ, భవన కమిటీలను రద్దు చేసి, ఆయన వారసులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి.

2. అందరినీ కలుపుకుని పోవాలి: రాష్ట్రంలో కొమురయ్య గారి ఆత్మగౌరవం కోసం పనిచేస్తున్న ఇతర చిన్న చిన్న సంఘాలను, మేధావులను విస్మరించకూడదు. జయంతి, వర్ధంతులను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా, అధికారికంగా నిర్వహించడానికి విస్తృత ప్రచారం కల్పించాలి.

3. చారిత్రక గుర్తింపు: పాఠ్యపుస్తకాల్లో దొడ్డి కొమురయ్య గారి పూర్తి చరిత్రను చేర్చాలి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలి.

4. పేర్ల ప్రస్తావన: జనగామ జిల్లాకు "దొడ్డి కొమురయ్య కురుమ జిల్లా" అని, మామునూరు ఎయిర్ పోర్ట్ కు మరియు ఉస్మానియా యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలనే డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లాలి.

రాష్ట్ర కురుమ సంఘం నాయకులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకుని, స్వార్థ రాజకీయాలను పక్కనబెట్టి, దొడ్డి కొమురయ్య గారి వారసత్వానికి తగిన గౌరవం కల్పించాలి. యువత ఈ విషయంలో చైతన్యంతో ముందడుగు వేయాలని యావత్ తెలంగాణ సమాజం కోరుకుంటుంది. ముత్త సంపత్ కురుమ కురుమ సంఘం విశ్లేషకులు 9441651280హైదరాబాద్

# క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి ఎస్సై సాంబశివరావు





**పుల్లల చెరువు మండల ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** చేపల మడుగులో ఎస్ఐ సాంబశివరావు హెచ్చరిక పుల్లలచెరువు, ఆదివారం మండలంలోని చేపల మడుగు గ్రామంలో పోలీసుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు మాట్లాడుతూ, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు ప్రస్తుతం ఐపీఎల్ మరియు ఇతర క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో కొంతమంది బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్‌ల వల్ల కేవలం డబ్బు మాత్రమే కాకుండా, కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమ విలువైన సమయాన్ని, తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన సొమ్మును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. గ్రామంలో ఎవరైనా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నా లేదా ఆడుతున్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని గ్రామస్థులను కోరారు. బెట్టింగ్ గ్యాంగ్‌లను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# లంపకలోవలో విషాదం..

జనసేన సీనియర్ నేత మాధవరావు కన్నుమూత

గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన వైనం..

అమెరికా నుండి స్వగ్రామానికి బయలుదేరిన తనయుడు నాగేశ్వరరావు

మేడిశెట్టి సూర్యకిరణ్ సహా పలువురు జనసేన నేతల సంతాపం



**ప్రత్తిపాడు ( అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 12):** ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు మేకల మాధవరావు ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. నిన్నటి వరకు ఆరోగ్యంగా ఉన్న ఆయన, ఒక్కసారిగా గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియడంతో లంపకలోవ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జనసేన పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ స్థానిక నాయకులు, కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు.

**అమెరికా నుండి రానున్న తనయుడు:** మాధవరావు కుమారుడు, ఎన్నారై మేకల నాగేశ్వరరావు ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నారు. వృత్తిరీత్యా అక్కడ ఉన్నప్పటికీ, ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ సుపరిచితులుగా మారారు. తండ్రి మరణవార్త విన్న నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన అంత్యక్రియల నిమిత్తం అమెరికా నుండి స్వగ్రామమైన లంపకలోవకు బయలుదేరారు.

**నేతల పరామర్శ:** మాధవరావు మృతిపై జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మాధవరావు మరణం పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి జనసేన నాయకులు నాగేశ్వరరావుకు ఫోన్ చేసి పరామర్శించి, ధైర్యం చెప్పారు. కుమారుడు స్వగ్రామానికి చేరుకున్న అనంతరం మాధవరావు అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల











**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగం పండించిన ప్రతి చివరి దాన్యం గింజను సైతం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ, కొల్లూరు, మందనపల్లి గ్రామాలతోపాటు ఆలేరు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన వేరువేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ, రైతులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మధ్యవర్తులు లేకుండానే నేరుగా రైతుల నుండి ధాన్యం సేకరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు నిబంధనలకు అనుకూలంగా తీసుకురావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, రైతులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇవి ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూమ్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య







**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని మంతపురి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూమ్ ను ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పెరుగుతున్న పెట్రోల్ ధరల నేపథ్యంలో విద్యుత్ వాహనాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు. తక్కువ ఖర్చుతోపాటు పర్యావరణాన్ని కాపాడే విధంగా ఈవి వాహనాలు నిలవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రికల్ మోబిలిటీకి ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. షోరూం యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా స్కీంను ఆయన ప్రారంభించి వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందించినందుకు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి





**ఆలేరు ఏప్రిల్ 12.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ స్థాపన భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునిత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం ఆత్మకూరు ఎం మండలానికి చెందిన పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి....



**బొమ్మలరామారం ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని తూముకుంట నుండి బండకాడిపల్లి వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామాలలో ఉన్న మౌలిక సమస్యలైన రోడ్లు, ఇతర మౌలిక సమస్యల పరిష్కారం కోసం పనిచేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నేటికీ సమస్యల పరిష్కారం కోసం కృషిచేయకుండా కల్లబొల్లి కబుర్లు చెప్పడం సమంజసం కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డుకు నిధులు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ నేటి ప్రభుత్వం ఎందుకు ఆ రోడ్డును పూర్తి చేయడం లేదా చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందు ప్రజలు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, నాయకులు పున్నమ్మ, కోటేష్, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమరయ్య పోరాటం ఆదర్శనీయం







**భువనగిరి ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నేలకొరిగిన దొడ్డి కొమరయ్య పోరాట వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు చేస్తున్న కృషి మరువలేనిదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశం లు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని కేర్చి పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య స్మారక విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చిన్న వయసులోనే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమరయ్య త్యాగం, తెగువ ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదిగా పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ అభివృద్ధి కోసం కురుమలు సమైక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి కురుమ సామాజిక వర్గానికి చెందిన పదిమందికి పైగా నాయకులు పోటీచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కురుమ సామాజిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలి

ప్రెస్ క్లబ్ డిమాండ్....



**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను అందించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బహుమతి కుర్షీద్ పాషా డిమాండ్ చేశారు ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న, దా పత్రికలు అని తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ వైద్య సేవలు పొందేలకు హెల్త్ కార్డులను జారీచేసి, మెరుగైన వైద్య సేవలు పొందేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోర్టూరి ఉపేందర్, సీనియర్ జర్నలిస్టు ఎర్ర జాన్సన్, తోట మల్లయ్య, గుండు మహేందర్, ఏలగల కుమారస్వామి, ఘూడల సాగర్, వంగరి శివకుమార్, సిరిగిరి స్వామి, సీసా సాయిరాం, సందేన శంకర్, గుండు మధు, మంచన మల్లేశం, బోడ నరేష్, కూళ్ల సిద్దులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా చిన్నం



**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా పట్టణ కేంద్రానికి చెందిన యాదగిరి ఎన్నికయ్యారు. ఆదివారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయం ఆవరణలో జరిగిన కురుమ సంఘం సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఎన్నుకున్న కురుమ సంఘం సభ్యులకు కృతజ్ఞత తెలిపారు. కురుమ సంఘం ఐక్యత కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...!

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు ఆపన్న హస్తం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి చండూరు మండలం ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలం కస్తాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు కస్తాల గ్రామ శాఖ అధ్యక్షుడు కలిమికొండ మల్లేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు..లబ్ధి పొందిన ఆరుగురు వ్యక్తులకు 1,88,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు,మెండు నారాయణరెడ్డి 36వేల రూపాయలు, నిమ్మల సంజీవరెడ్డి 48,000, గురజాల లక్ష్మ లక్ష్మమ్మ 30,500, గుడిపల్లి సుమతమ్మ 22,000,/- జాల గణేష్ 23000, కంచరకుంట్ల లక్ష్మమ్మ 29000,రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు..అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు..నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెక్కులు అందించినట్లు చెప్పారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాతల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, ఎఫ్ ఎస్ మాజీ డైరెబిక్షం కట్ట బిక్షం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పంగ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గంటకంపు అశోక్, వార్డు మెంబర్లు కట్ట సైదులు, గురుజాల రమ్య, దోనాల శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండమల్ల నరసింహ, ఆకారపు మల్లయ్య, జాల రవీందర్ రెడ్డి, గురిజాల స్వామి, కట్ట రామకృష్ణ, జాల రాములు,జింకల సునీత, జాల నరసింహ,కస్తాల గ్రామ పెద్దలు మెండు బ్రహ్మానందరెడ్డి, మేకల సత్తిరెడ్డి, మోహన్ రెడ్డి, జింకల జిన్నాభాయ్, గంట భరత్, నాంపల్లి ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు...

## మరోసారి రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విఆర్ కళాశాల విద్యార్థులు




**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని విఆర్ కళాశాల విద్యార్థులు మరోసారి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆదివారం నాడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులను కైవసం చేసుకుని తమ స్థానాన్ని పటిష్టం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కు నాలం అయ్యప్ప మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి, తమ కళాశాల పేరును రాష్ట్రస్థాయిలో మరో మారు నిలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో డైరీ అక్షిత ఎంపీసీ విభాగంలో 10 మార్కులకు గాను 991 మార్కులు సాధించింది. మరో విద్యార్థి బిరుదు శృతి 1000 మార్పులకు గాను బైపీసీ విభాగంలో 988 సాధించింది. బర్రె ప్రణీత 1000 మార్కులకు గాను 984, కోయిలకారి మేఘన 979, సీఈసీ విభాగంలో సాధించారు. ప్రథమ సంవత్సరంలో చిత్తోజుకు సాయి ప్రసన్న 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించింది. మరో విద్యార్థి జుబేరియా 470 మాత్రమే 461 మార్కులు సాధించింది. బైపిసి విభాగంలో సఫూరా ఫిర్దోస్ 440 మార్కుల గాను 431 మార్కులు సాధించింది. మరో విద్యార్థి నరెడ్డి స్పందన 430 మార్కులు సాధించింది. సీఈసీ విభాగంలో నాజియా జబీన్ 500 మార్పులకు గాను 479, ఎండి అంజర్ 442 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్పులు సాధించిన విద్యార్థులను మెమొంటోళ్లు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి రాజు, అధ్యాపకులు పరశు రాములు, మానస, మధు, మదన్, వీరాచారి, కమలాకర్, సునంద, కృష్ణ, ఉప్పచారి, రమేష్, ఇందిరా, లావణ్య, సమీరా, సుభాష్, వంశీ, సింధు, నర్మదా తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు....

## పేదల భూములను ఆక్రమించుకున్న, పేలుడు పదార్థాల తయారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాండు ఆరోపణ...



**బొమ్మలరామారం ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** పేదల భూములను ఆక్రమించుకొని, పేలుడు పదార్థాల పరిశ్రమలను ఏర్పాటు చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం, అధికారులు ఘోరంగా వైఫల్యం చెందాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ఆరోపించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని 50 సర్వే నెంబర్లలో సుమారు 1000 ఎకరాలకు పైగా పేదల భూములను, ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని పేలుడు పదార్థాల పరిశ్రమను ఏర్పాటు చేసి, పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. పేదలకు సంబంధించిన మొక్క ఎకరం భూమి ఉన్న అతి తక్కువ రేటుకు కొనుగోలు చేసి, తమ అనుచరులతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ, పేదల భూములను అమ్మే విధంగా ఒత్తిడి తీసుకురావడం, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. రైతులకు భూములు లేకపోవడంతో ఉపాధి కోల్పోయి రోజువారి జీవనం ఇబ్బందిగా మారిందని అన్నారు. అనేక సార్లు పేదలు మా భూములను ఆక్రమించుకొని పేలుడు పదార్థాల పరీక్షలను ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పేదల, ప్రభుత్వ భూములను ఆక్రమించిన పరిశ్రమ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, నాయకులు ముక్కర్ల పున్నమ్మ, ప్యారారం నరసింహ, దేవేందర్ రెడ్డి, కోటేష్, లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు....

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని సర్పంచ్ ఐరేణి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన.4 గురు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని నాలుగు కుటుంబాలకు నూతన వస్త్రాలను తీగల తిరుమల్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు పేదవారికి ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సీతారం మధు, గోపాల్ రెడ్డి, శమ్మి, నయీమ్, నరేష్, నర్సింలు, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న క్యామ




**ఆలేరు ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని జన్వాడ గ్రామ మాజీ సర్పంచ్ గౌడిచర్ల లలిత నర్సింహా నూతనంగా నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన క్యామ



**ఆలేరు ఏప్రిల్ 12. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ వ్యాఖ్యాన శిక్షకులు కర్నె అరవింద్ ఆకస్మిక మరణం పొందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హుటాహుటిన అరవింద్ నివాసానికి వెళ్లి, పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అరవింద్ మరణం తీవ్ర విషాదకరం అని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## 23 న సంగీతావదానం



**కాకినాడ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** సరస్వతీ గాన సభ ఆధ్వర్యంలో ఈనెల 23 సాయంత్రం 6:30 గంటలకు కాకినాడ సూర్య కళామందిరంలో సంగీతావధానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సభ గౌరవాధ్యక్షులు అంతర్జాతీయ గాయని శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి తెలిపారు. అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ (హైదరాబాద్) సమన్వయకర్తగా మునిగంటి వెంకటరావు వ్యవహరిస్తారు. పుచ్ఛకులుగా 8 మంది పాల్గొని వివిధ అంశాలపై పలు అంశాలను ప్రస్తావిస్తూ సంగీత అవధాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. రాగ మార్పు పై శ్రీమతి పెద్దాడ సూర్య కుమారి, రస మార్పు పై ద్విభాష్యం నగేష్ బాబు, తాళ మార్పు పై ఆకొండి శ్రీనివాస రాజారావు, రాగ మాలిక మార్పుపై విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి, స్వరంపై పెండ్యాల సుబ్బారావు, స్వరాక్షరిపై వేపకాయల రామకృష్ణ,వర్ణనపై చెరుకువాడ సత్యనారాయణ, అప్రస్తుత ప్రసంగంపై ఆ కొండి శ్రీ వెంకట సూర్యనారాయణ మూర్తి లు పాల్గొంటారన్నారు. సంగీతాభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# కాలం ముందుకీ వెనక్కీ

ఇన్ఫోగ్రాఫిక్







మానవాళి దైనందిన జీవితం అంతా సూర్య గమనం మీదే ఆధారపడి ఉంది. తూర్పు కనుమల్లో సూర్యుడు ఉదయించింది మొదలు పడమటి కోనలోకి జారుకునే వరకు మానవాళి జాగృతమై ఉంటుంది. అయితే సూర్యోదయం, అస్తమయం, రాత్రి, పగటి వేళలు ఒక్కోదేశంలో ఒక్కోరకంగా ఉంటాయి. ప్రాంతాలను బట్టి వీటిల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. సూర్యుడి శక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో కొన్ని దేశాల్లో గడియారంలో కాలాన్ని ముందుకీ, వెనక్కీ మార్చేస్తుంటాయి. దాన్నే 'డే లైట్ సేవింగ్ టైమ్' అని పిలుస్తుంటారు. అమెరికాతోపాటు ప్రపంచవ్యాప్తంగా సుమారు 72 దేశాలు ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రతి సంవత్సరం వేసవిలో ఈ దేశాల వాళ్లు గంట ముందుంటారు. మళ్లీ శీతకాలం ప్రారంభంలో మళ్లీ యథాప్రకారం కాలాన్ని సెట్ చేసుకుంటారు. అమెరికాలో మార్చి నెల రెండో ఆదివారం అర్ధరాత్రి 1.59.59 గంటల తర్వాత రెండు గంటలు కాకుండా గడియారంలో సమయాన్ని 3 గంటలుగా మారుస్తారు. అలా ఒక గంట సమయాన్ని ముందుకు జరుపుతారు. మళ్లీ నవంబర్ మాసం మొదటి ఆదివారం 1.59.59 గంటల తర్వాత సమయాన్ని మళ్లీ ఒంటిగంటకు సెట్ చేస్తారు. డే లైట్ సేవింగ్ టైమ్ విధానాన్ని అనుసరిస్తున్న దేశాలన్నీ కాస్త అటూఇటూగా ఇదే నెలల్లో సమయాన్ని ముందుకీ, వెనక్కీ జరుపుతుంటాయి. గడియారాల్లో మాన్యువల్‌గా సమయాన్ని మారుస్తారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ లాంటి పరికరాల్లో టైమ్ ఆటోమేటిక్‌గా మారిపోతుంది. ప్రజలు పగటి సమయాన్ని, సూర్యకాంతిని విస్తృతంగా ఉపయోగించుకోవాలని ఆయాదేశాలు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. సాధారణంగా ఉద్యోగులు, కార్మికులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తారు. వేసవిలో సమయాన్ని గంట ముందుకు జరపడం వల్ల ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పని చేసి తొందరగా ఇంటికి వెళ్తారు (గడియారం పరంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు). సాయంత్రం ఇంకా వెలుగు ఉంటుంది కాబట్టి కుటుంబంతో బయటికి విహారానికి వెళ్తారు. తద్వారా ఇండ్లలో విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే సాయంత్రం వేళ విహారానికి వెళ్లే కుటుంబాల వల్ల మార్కెట్‌లో కొనుగోళ్లు పెరుగుతాయి. అలా ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఈ ఉద్దేశంతోనే పలు దేశాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. 1895 సంవత్సరంలో జార్జ్ హడ్సన్ అనే శాస్త్రవేత్త ఈ విధానాన్ని ప్రతిపాదించాడు. వేటకు వెళ్లడం ఆయన అభిరుచి. ల్యాబ్‌లో పనిముగిసే సమయానికి చీకటి పడుతుండటం ఆయనకు విసుగు తెప్పించింది. దీంతో గడియారంలో సమయాన్ని ఓ గంట ముందుకు జరిపితే.. సాయంత్రం పెందరాలే పని ముగించుకొని వెలుతురు ఉన్నప్పుడే వేటకు వెళ్లొచ్చని భావించాడట. అలా 'డే లైట్ సేవింగ్ టైమ్'కు శ్రీకారం చుట్టాడు. 1784 ప్రాంతంలో అమెరికాకు చెందిన శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు 'డే లైట్ సేవింగ్ టైమ్'ను ప్రతిపాదించాడని కొందరు చెబుతారు. 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని తొలిగా అమలుపరిచిన దేశం జర్మనీ అని చెబుతారు. 1916లో మొదటిసారి ఈ సమయ మార్పులను అమలుచేసింది. తర్వాత ఆస్ట్రియా, అమెరికా, యూరప్ దేశాలు కూడా ఈ పాలసీని పాటించడం మొదలుపెట్టాయి. ఇప్పటికీ మార్చి, నవంబర్ నెలల్లో టైమ్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నాయి. ఇండియా సహా ఆసియా, ఆఫ్రికా దేశాలేవీ దీన్ని పాటించడం లేదు. అమెరికాలోని ఆరిజోనా, హవాయి రాష్ట్రాలు కూడా ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్'ను పాటించడం లేదు.

# ఆక్స్‌ఫర్డ్ హెచ్చరిక బ్రెయిన్ రాట్



అలా ఫోన్ చూస్తూ కూర్చుంటే మెదడు పుచ్చిపోతుంది అనే తిట్లు ప్రతి ఇంట్లో వినిపిస్తూనే ఉంటాయి. ఫోన్ ఎక్కువ సేపు చూస్తున్నావంటూ పెద్దలు.. పిల్లల్ని తిట్టినప్పుడల్లా 'హోంవర్క్ కోసం' అని వాళ్లు సర్దిచెప్పే ప్రయత్నం చేయడం కామన్. 'నువ్వు కూడా ఫోన్ చూస్తున్నావ'ని పిల్లలు పెద్దల్ని నిలదీసినప్పుడు 'అది ఆఫీసు పని మీద అని మభ్యపుచ్చడమూ' చూస్తున్నాం! ఒక్క మాట మాత్రం వాస్తవం. లోకం అంతా ఇప్పుడు ఫోన్ అనే వ్యసనంతోనే జీవిస్తున్నది. డేటా చవకగా మారిపోవడంతో ఆ వ్యసనం నానాటికీ విస్తరిస్తున్నది. ఇంతకీ ఈ తెలిసిన విషయాన్నే మళ్లీ గుర్తుచేసుకోవడానికి ఓ కారణం ఉంది. ఆంగ్ల నిఘంటువుల్లో తలమానికం అయినా ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాన్ని సూచించే 'బ్రెయిన్ రాట్' అనే పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది.

## ఏమిటీ వర్డ్ ఆఫ్ ది ఇయర్?

నిఘంటు నిర్మాణంలోనో, భాష చుట్టూ అల్లుకునో పనిచేసే చాలా సంస్థలు ఏటా ఒక ముఖ్యమైన పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటిస్తుంటాయి. దాదాపు 50 ఏళ్ల క్రితం మొదలైన ఆనవాయితీ ఇది. కేంబ్రిడ్జ్, కొలిన్స్, వెబ్‌స్టర్‌లతోపాటుగా ఆక్స్‌ఫర్డ్ కూడా ఏటా ఈ ప్రక్రియ చేపడుతుంది. గత ఏడాదిలో ఆ పదాన్ని ఉపయోగించిన తీరు, భావప్రకటన సంస్కృతులను అది ప్రతిబింబించిన విధానం ఆధారంగా ఈ పదాన్ని నిర్ణయిస్తారు. ఆక్స్‌ఫర్డ్ కోసం నిష్ణాతులైన సంపాదకులు, భాషా నిపుణులు ఉన్నప్పటికీ వేల మంది పాఠకుల నుంచి వచ్చిన ఓటింగ్ ఆధారంగానే ఈ పదాన్ని నిర్ణయిస్తారు. డెమ్యూర్, డైనమిక్ ప్రైసింగ్, స్లాప్, లోర్ లాంటి ఎన్నో పదాలను దాటుకుని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ కిరీటాన్ని' అందుకుంది బ్రెయిన్ రాట్. 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.

## కొత్తదేమీ కాదు!

బ్రెయిన్ రాట్ అనే పదాన్ని ఈమధ్య కాలంలో విస్తృతంగా వాడుతున్నారు కానీ, దీనికి 170 ఏండ్ల చరిత్ర ఉంది. ప్రముఖ రచయిత, తత్వవేత్త హెన్రీ డేవిడ్ థోరో తన వాల్డెన్ పుస్తకంలో ఈ పదాన్ని ఉపయోగించారు. ఆలోచనా స్థాయి రోజురోజుకీ దిగజారడానికి సూచనగా ఈ పదాన్ని వాడారు. అయితే 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.

## దీని భావమేమి?

ఏమీ తోచడం లేదనో, చేతిలో ఫోన్ ఉందనో, అలవాటు మానుకోలేకనో సోషల్ మీడియాను అలా గంటల తరబడి చూస్తూ ఉండిపోవడం నేటి తరం రివాజుగా మారింది! ఎలాంటి ఆలోచనలూ, అనుభూతులూ లేకుండానే ఫోన్ మీద వేలును ఆడిస్తూ స్తబ్ధుగా ఉండిపోవడం పిల్లల నుంచి పెద్దల వరకూ అలవాటైంది. ఎంత పనిలో ఉన్నా.. ఒక్కసారి రీల్స్‌లోకి తలదూరిస్తే.. అరగంట స్వాహా! నిద్ర ముంచుకొచ్చే వేళ ఒక్క షార్ట్ కంటపడిందా.. ఇక అంతే సంగతులు. స్మార్ట్ స్క్రీన్ మీద వేలు తైతక్కలాడటమూ, షార్ట్స్ పరంపర కొనసాగటమూ పరిపాటుగా మారింది. దీని వల్ల పనికిరాని కంటెంట్ కూడా మెదడులోకి చేరిపోతున్నది. ప్రతికూల విషయాలూ మనసును కబళించేస్తున్నాయి. అది వ్యక్తుల ఆరోగ్యం మీద, సమాజం పోకడ మీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న భయాన్ని ప్రకటించేదే ఈ బ్రెయిన్ రాట్. ఆక్స్‌ఫర్డ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. అది కేవలం ప్రచారంలో ఉన్న పదం మాత్రమే కాదు. సమాజంలో వస్తున్న మార్పులకు కూడా చిహ్నంగా నిలుస్తుంది. అందుకే ట్క్లైమెట్ ఎమర్జెన్సీ, గోబ్లిన్ మోడ్, రిజ్ ఇలా ఏటా ప్రకటించే ఆక్స్‌ఫర్డ్ పదాలను లోకం జాగ్రత్తగా గమనిస్తుంది. ఆ విషయంలో కాస్త అవగాహన మొదలవుతుంది. అలా బ్రెయిన్ రాట్ కూడా డిజిటల్ వ్యసనం గురించి అందరినీ హెచ్చరిస్తుందని భావిద్దాం. బ్రెయిన్ రాట్ నుంచి బయటపడి శారీరకంగా, మానసికంగా రాటుదేలాలని ఆశిద్దాం!!

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

# రక్షణ సైన్యం ఆధ్వర్యంలో విజయ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఏప్రిల్ 12 (అఖండ భూమి న్యూస్):** ఉచిత వైద్యం -- సమాన ఆరోగ్య హక్కు ఉచిత వైద్యం అనేది ప్రతి మనిషికి అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక హక్కు. ఆరోగ్యం లేకపోతే మన జీవితం సుఖంగా ఉండదు. కానీ చాలా మంది పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్య సేవలు అందుకోవడం కష్టంగా మారింది. ఇలాంటి సందర్భాల్లో ఉచిత వైద్యం ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. ఉచిత వైద్యం వల్ల పేదలు అప్పుల బారిన పడకుండా రక్షణ పొందుతారు. అనారోగ్యం వచ్చినప్పుడు డబ్బు లేకపోవడం వల్ల చికిత్స తీసుకోలేని పరిస్థితి తగ్గుతుంది. సమాజంలో ఆరోగ్య స్థాయి మెరుగుపడుతుంది. వ్యాధులు ముందుగానే గుర్తించి చికిత్స చేయడం ద్వారా మరణాలను కూడా తగ్గించవచ్చు. ఈ విధానం లోనే భాగంగా బాపట్ల మండలం వెంగల్ విహార్ రక్షణ సైన్యం ప్రార్థన మందిరం నందు స్థానిక "విజయ హాస్పిటల్" సహకారం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. "విజయ హాస్పిటల్" నిర్వాహకులు లిడాక్టర్. సి. ఎచ్ మీనా.. ( ఎమ్. బి. బి. ఎస్ )ఎమ్ . ఎమ్.ఇ. డి (సిఎంసీ వెల్లూర్) ఎఫ్ డి జి ఓ (మెడ్ వర్సిటీ ) పాల్గొని వెంగల్ విహార్ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రక్షణ సైన్యం సంఘ కాపరులు కెప్టెన్ గంజి జయప్రకాష్, మౌనిక బేడీ దంపతులు మాట్లాడుతూ.. విజయ హాస్పిటల్ యాజమాన్యం వారిని తమ సంఘ పెద్దలు మరియు కౌన్సిల్ మెంబెర్స్ కలసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాము అని అడిగినప్పుడు డాక్టర్ మీనా సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమాజం లో ఇలాంటి సేవలు చేయడం ద్వారా ప్రజలు తమ ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకుంటారని సంఘకాపరులు అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘంలోని పెద్దలు మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరీక్ష లు చేయించుకున్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సంఘ కాపరులకు మరియు విజయ హాస్పిటల్ యాజమాన్యం వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!















ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయో ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లు ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"DOOR NO 12, BLOCK 5, PAPIREDDY COLONY, RAJEEV GRUHA KALPA, CHANDA NAGAR, HYDERABAD, RANGAREDDY, TELANGANA - 500019, "Printed at VSAR PUBLICATIONS, 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006,TGTEL/25/A3217, E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559